తరంగాలు

రిపోర్టర్లు కావలెను

అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.

సంప్రదించండి...

94949 23460



ఎడిటర్ : దర్శం నాగరాజు

RNI . TELTEL / 2022 / 83463

జాతీయ దిన పత్రిక

# తరంగాలు

Tharangalu Daily News Paper

ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్

శుక్రవారం

7 ఫిబ్రవరి 2025

సంపుటి : 226

సంచిక : 2

పేజీలు : 12

వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa


Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna


**స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా**

# దూసుకెళ్లాలి

- బిసి కులగణన, ఎస్సీ వర్గీకరణలపై ప్రజలకు వివరించాలి
- విపక్షాల విమర్శలను ధీటుగా తిప్పికొట్టాల్సిందే
- స్థానిక ఎన్నికల్లో ఏకగ్రీవాలపై దృష్టి సారించండి
- సీఎల్పి భేటీలో ఎమ్మెల్యేలకు సీఎం రేవంత్ దిశానిర్దేశం

**సమస్యలు ఉంటే నేరుగా నాతో చెప్పుకోండి**




హైదరాబాద్,

స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కొత్త, పాత నేతలు సమన్వయంతో సాగాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్ చార్జి దీపాదాస్ మున్షీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేశారు. నియోజకవర్గాల్లో కొత్త పాత నేతలు సమన్వయంతో సాగితేనే స్థానిక సంస్థల్లో పాగా వేయగలమని సూచించారు.

-మిగతా 2 లో



## వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీ కాదు

- ఏళ్లుగా అక్రమ వసలదారులను పంపిచేస్తున్న అమెరికా
- ఇది మన దేశానికే కాదు..అన్ని దేశాలకు వర్తిస్తుంది
- రాజ్యసభలో విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రకటన
- వలసదారులకు బేడీలు వేశారని విపక్ష ఎంపిల ఆందోళన

**న్యూఢిల్లీ, తరంగాలు**

అమెరికా నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ కొత్తదేమీ కాదని భారత విదేశాంగ శాఖ మంత్రి ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. అమెరికాలో ఏళ్ల నుంచి అక్రమ వలసదారుల తరలింపు పక్రియ జరుగుతూనే ఉంది. ఇది ఏ ఒక్క దేశానికి సంబంధించిన విధానం కాదు. అన్నిదేశాల అక్రమ వలసదారులను అమెరికా వెనక్కి పంపిస్తోంది. 2012లో ఈ సంఖ్య 530గా ఉండగా.. 2019లో

-మిగతా 2 లో

## తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

**రూ. 176.5 కోట్ల విడుదలకు ఆమోదం**

**హైదరాబాద్,తరంగాలు**

జాతీయ రోడ్డు రవాణా, రహదారుల మంత్రిత్వ శాఖ "రాష్ట్రాలకు ప్రత్యేక ఆర్థిక పెట్టుబడి పథకం "కింద తెలంగాణకు రూ.176.5 కోట్ల విడుదలకు ఆమోదం తెలిపింది. ఈ పథకం కింద నిర్దేశించిన మైలురాయిని సాధించినందుకు రాష్ట్రాలు ప్రోత్సాహక మొత్తాన్ని పొందేందుకు అర్హులు. తెలంగాణ రాష్ట్రానికి జాతీయ రోడ్డు రవాణా శాఖ అదనపు ప్రోత్సాహక సహాయం అందించింది. తెలంగాణ ఈ పథకం ద్వారా మైల్ స్టోన్ 1లో రూ.51.5 కోట్లు , మైల్ స్టోన్ 2లో రూ.125 కోట్లకు

-మిగతా 2 లో






## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

- విద్యార్థుల ప్రయోజనాలకు ఇది విఘాతం
- కేంద్రమంత్రికి కెటిఆర్ వినతి పత్రం అందచేత
- ఎన్‌హెచ్ 365 పొడిగించాలని గడ్కరీకి కెటిఆర్ వినతి

**న్యూఢిల్లీ, తరంగాలు**

యూజీసీ నూతన మార్గదర్శకాలపై తమ అభిప్రాయాలను కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు నివేదించినట్లు మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ తెలిపారు. ఈ మేరకు ఆయన దిల్లీలో మీడియాతో మాట్లాడారు. తమ అభిప్రాయాలను తెలియజేసేందుకు కేంద్ర మంత్రిని కలిసినట్లు చెప్పారు. రాష్ట్ర వర్సిటీల్లో సెర్చ్ కమిటీల బాధ్యతను

-మిగతా 2 లో



## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

-ఆర్ఎస్ఎస్ భావజాల జొప్పించే ప్రయత్నం

-డిఎంకె ఆందోళనలో రాహుల్ విమర్శలు

**న్యూఢిల్లీ,**

యూజీసీ ముసాయిదా విద్యాపరమైన చర్య మాత్రమే కాదని, ఇది మన చరిత్ర, సంప్రదాయం, సంస్కృతి, భాషలపై దాడి చేసేందుకు ఆరెస్సెస్ చేస్తున్న ప్రయత్నం అని కాంగ్రెస్ ఎంపి, ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్నారు. ఇదే విషయాన్ని తాను కొంతకాలంగా చెబుతున్నానని అన్నారు. ఈ దేశంలో

-మిగతా 2 లో

## కులగణన పై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

- పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నాం
- పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం
- ఈ నెలలోనే రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం
- పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ వెల్లడి

**హైదరాబాద్,తరంగాలు**

కులగణనపై విపక్షాలు ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నాయని వాటిని తిప్పికొట్టాలని కాంగ్రెస్ నిర్ణయించిందని పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. విపక్షాల దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలని ఎమ్మెల్యేలకు సూచించామని అన్నారు. పీసీసీ కార్యవర్గం రూపకల్పనపై సలహాలు తీసుకున్నట్లు వెల్లడించారు. పార్టీ నిర్మాణం, పథకాల అమలుపై పరిపూర్ణంగా చర్చించాం. రాష్ట్ర ఆదాయం, అప్పులు, వ్యయంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించాం. ఫిబ్రవరిలో రెండు భారీ బహిరంగ సభలు నిర్వహిస్తాం. బహిరంగ సభలకు అధిష్ఠానం నేతలను ఆహ్వానించేందుకే దిల్లీ వెళ్తున్నాం.

-మిగతా 2 లో





## 12 నుంచి మినీ మేడారం జాతర

- 4 రోజులపాటు జాతర సంబురాలు
- పటిష్ట ఏర్పాటు చేసిన అధికారులు

**హైదరాబాద్, తరంగాలు**

ఆసియా ఖండంలోనే అతి పెద్దదైన గిరిజన జాతర అయిన మేడారం సమ్మక్క, సారలమ్మ మినీ జాతరకు సమయం ఆసన్నమైంది. మహాజాతర ముగిసిన ఏడాదికి అదే మాదిరిగా మినీ మేడారం జాతర జరుగుతున్న

-మిగతా 2 లో



## అంబేడ్కర్‌ను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

**ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది**

-అంబేడ్కర్‌ను ఓడించేందుకు అనేక కుట్రలుచేసింది

-రాజ్యసభలో మరోమారు కాంగ్రెస్‌ను దునుమాడిని మోడీ

**న్యూఢిల్లీ,**

రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్ పట్ల కాంగ్రెస్‌కు ఏనాడూ గౌరవం లేదని ప్రధాని మోడీ అన్నారు. ఓట్ల రాజకీయంకోసం ఇప్పుడు ఆయన పేరును వాడుకుంటోందని మండిపడ్డారు.

-మిగతా 2 లో

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా దూసుకెళ్లాలా

(మొదటి తరువాయి)

కామారెడ్డి డిక్లరేషన్ కు అనుగుణంగా బీసీ కులగణన చేపట్టామని, ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతా చేస్తున్నాయని, వాటిని తిప్పికొట్టేందుకు ఉత్తర తెలంగాణలో భారీ బహిరంగ సభకు ప్లాన్ చేద్దామని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన ప్రాభవాన్ని నిలబెట్టుకోవాలని, ప్రతీ స్థాయిలో విజయాన్ని సాధించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలకు స్పష్టమైన దిశానిర్దేశం ఇచ్చారు. అలాగే సమస్యలపై ఎమ్మెల్యేలు నేరుగా తనను కలుసుకోవచ్చని అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ సమావేశంలో సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షీ, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు కోసం పార్టీ బలోపేతానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని, ఇందుకోసం ఎమ్మెల్యేలు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో కాంగ్రెస్ బలాన్ని పెంపొందించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో అధిక సంఖ్యలో ఏకగ్రీవ విజయం సాధించే బాధ్యత ఎమ్మెల్యేలదేనని స్పష్టం చేశారు. ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుకు నిదర్శనంగా అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని సూచించారు. ముఖ్యంగా గ్రామాల్లో సీసీ రోడ్ల నిర్మాణం, ఆలయాల అభివృద్ధి, వివిధ నిర్మాణాలకు అనుమతులు మంజూరు చేయడం, నిధుల కేటాయింపు కోసం తక్షణమే సంబంధిత మంత్రులను కలవాలని సూచించారు. స్థానిక సంస్థల పదవుల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సీఎం స్పష్టం చేశారు. ఇది పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ఉండేలా, బీసీ వర్గాలకు న్యాయం జరిగేలా చూడాలని ఎమ్మెల్యేలను ఆదేశించారు. బీసీ నాయకత్వాన్ని ముందుకు తేవడానికి, వారికి అధికారంలో మద్దతుగా నిలిచేందుకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని సీఎం పేర్కొన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల విజయమే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో మరింత దృఢంగా నిలిచేలా చేస్తుందని, అందుకే ప్రతి నియోజకవర్గం స్థాయిలో సమర్థవంతమైన ఎన్నికల ప్రణాళికలు రూపొందించాలన్నారు. ప్రజలకు చేరువగా ఉంటూ ప్రభుత్వ పథకాలను గట్టిగా ప్రచారం చేయాలని ఎమ్మెల్యేలకు సూచించారు. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు పార్టీ విజయానికి శ్రమించాలని, ముఖ్యంగా గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు. బీసీ కులగణను శాస్త్రీయంగా చేపట్టామని, దీనిపై ప్రతిపక్షాలు లేనిపోని అపోహలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని, ప్రతి ఎమ్మెల్యే నియోజకవర్గాల స్థాయిలోనే కౌంటర్ అటాక్ చేయాలని సూచించారు. అదే విధంగా ఎస్సీ వర్గకరణకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని, చెప్పామని, దానిని అమలు చేసి చూపామని అన్నారు. ఎస్సీ వర్గీకరణను వివరించేందుకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో భారీ బహిరంగ సభ నిర్వహించాలని ఈ మేరకు సమావేశంలో నిర్ణయించారని సమాచారం. దీంతో పాటు ఎమ్మెల్సీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహంపైనా చర్చ జరిగింది. ఎమ్మెల్యేలు ఏమైనా సమస్యలుంటే తన వద్దకు వచ్చి నేరుగా చెప్పుకోవచ్చని సీఎం చెప్పారు. ప్రభుత్వం అమలు చేసిన పథకాలను, గ్యారెంటీలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని అన్నారు. రైతు రుణమాఫీ, రైతు భరోసా పథకాలపై ప్రతిపక్షాలు లేని పోని అపోహలు సృష్టిస్తున్నాయని, అదే స్థాయిలో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కూడా కౌంటర్ ఇవ్వాలని సూచించినట్టు సమాచారం. ఇదలావుంటే ఎంసీహెచ్ఆర్డీలో జరిగిన సీఎల్పీ సమావేశానికి బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన పదిమంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు దూరంగా ఉన్నారు. దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావు, గూడెం మహిపాల్ రెడ్డి, కాలె యాదయ్య, ప్రకాశ్ గౌడ్, సంజయ కుమార్, కృష్ణమోహన్ రెడ్డి, అరికెపూడి గాంధీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి హాజరు కాలేదు. అసెంబ్లీ కార్యదర్శి నోటీసులు జారీ చేయడం, కేసు సుప్రీంకోర్టులో ఉండటం.. టెక్నికల్ గా ఏ సమస్యా రాకుండా ముందు జాగ్రత్త చర్యలగా వీరు గైర్హాజరైనట్టు సమాచారం.స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా దాదాపు ఐదున్నర గంటల పాటు తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అధ్యక్షతన సీఎల్పీ సమావేశం జరిగింది. మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరిగిన సమావేశానికి కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ముఖ్యనేతలు హాజరయ్యారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌ఛార్జ్ దీపాదాస్ మున్షీ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# వలసదారులను తిప్పి పంపడం కొత్తేమీ కాదు

(మొదటి తరువాయి)

2వేలకు పైగా ఉంది. అక్రమ వలసలను అరికట్టేందుకు కఠినంగా వ్యవహరించాలి. తమ దేశస్థులు విదేశాల్లో చట్టవిరుద్ధంగా ఉంటే వారిని స్వదేశాలకు రప్పించడం ఆయా దేశాల బాధ్యత' అని జైశంకర్ వివరించారు. తాజాగా అమెరికా 104 మంది భారతీయులను స్వదేశానికి పంపించడంపై ఈ మేరకు కేంద్రమంత్రి రాజ్యసభలో ప్రకటన చేశారు. వలసదారులకు సంకెళ్లు వేసి పంపిస్తున్నారని విపక్షాలు చేస్తున్న విమర్శలపై స్పందిస్తూ.. డీపోర్టేషన్ సమయంలో వలసదారుల పట్ల దురుసుగా వ్యవహరించకుండా చూసేందుకు అమెరికాతో సంప్రదింపులు చేస్తున్నామన్నారు. అమెరికా నుంచి అక్రమ వలసదారులను స్వదేశాలకు పంపించే ప్రక్రియను ఇమిగ్రేషన్ అండ్ కస్టమ్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ చూసుకుంటుంది. వలసదారులను ఎయిర్‌క్రాఫ్ట్‌లో తరలించే విధానాన్ని 2012 నుంచి అమలు చేస్తుండగా.. నిబంధనల ప్రకారం వారిని నిర్బంధిస్తారు. టాయిలెట్‌కు వెళ్లే సమయంలో అవసరమైతే వాటిని తొలగిస్తారు. సైనిక ఎయిర్‌క్రాఫ్ట్, చార్టర్డ్ విమానాలకూ ఇది వర్తిస్తుంది. ఇందులో ఎటువంటి మార్పు లేదు. అయితే, మహిళలు, చిన్నారులను నిర్బంధించలేదని ఐసీఈ అధికారులు మాకు సమాచారం ఇచ్చారని ఎస్ జైశంకర్ పేర్కొన్నారు. ప్రయాణ సమయంలో వారికి అవసరమైన ఆహారం, అత్యవసర వైద్య సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. భారతీయులను అమెరికా వెనక్కి పంపించిన విధానాన్ని లేవనెత్తిన విపక్షాలు పార్లమెంటులో నిరసనలు చేపట్టాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేశాయి. అమెరికా ప్రభుత్వ యంత్రాంగంతో తీసుకుంటున్న దౌత్యచర్యల గురించి వివరించాలని కోరాయి. దీనిపై లోక్‌సభ స్పీకర్ స్పందిస్తూ.. ఈ అంశం విదేశాంగ మంత్రిత్వశాఖకు సంబంధించినదని, కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే దృష్టి సారించిందన్నారు. ఇలా ఉభయసభలకు అంతరాయం కలుగుతోన్న క్రమంలోనే రాజ్యసభలో కేంద్ర మంత్రి దీనిపై ప్రకటన చేశారు.

దీనికి ముందు జైశంకర్ ప్రధాని మోదీతో భేటీ అయ్యారు. మరోవైపు, వలసదారుల భద్రత కోసం కేంద్రం కొత్త చట్టం తెచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. భారత్‌కు చెందిన 104 మంది అక్రమ వలసదారులు బుధవారం అమృత్‌సర్‌లో దిగారు. వారిని అమానవీయ పరిస్థితుల్లో తరలించారంటూ విపక్షాలు తీవ్ర విమర్శలు చేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ప్రధానితో విదేశాంగ మంత్రి భేటీ అయ్యారు. ఇక ప్రతిపక్ష ఎంపీల నిరసనలతో ఉభయ సభల కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. దిగువసభ మధ్యాహ్నం రెండు గంటల వరకు వాయిదా పడింది. ఈ అంశంపై మంత్రి పార్లమెంట్‌లో ప్రకటన చేయనున్నారు. అలాగే విదేశాల్లో ఉన్న భారత విద్యార్థుల సంక్షేమాన్ని ప్రభుత్వం ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తోందని తెలిపారు. ప్రస్తుతం వలసదారులు వెనక్కి రావడంతో కేంద్రం వారి భద్రత కోసం ప్రత్యేక చట్టం తీసుకువచ్చే యోచనలో ఉన్నట్లు తెలుస్తోంది. విదేశాల్లో ఉపాధి కోసం సురక్షితమైన, క్రమబద్ధమైన వలసలను ప్రోత్సహించేలా ఈ కొత్త చట్టంలో విధివిధానాలు ఉండనున్నట్లు సమాచారం. 'గతంలోనూ భారత వలసదారులను స్వదేశానికి తరలించారు. కానీ ఈవిధంగా మాత్రం జరగలేదని కాంగ్రెస్ ఎంపి శశిథరూర్ అన్నారు. మన పౌరుల చేతికి బేడీలు వేయడం అవమానకరం' అని థరూర్ విమర్శలు చేశారు. భారత వలసదారులచేతులకు సంకెళ్లు.. కాళ్లకు గొలుసులు వేసి స్వదేశానికి పంపించినట్లు కొన్ని దృశ్యాలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయ్యాయి. దీంతో ఇదికాస్తా రాజకీయ వివాదానికి దారితీసింది. ఈనేపథ్యంలో కేంద్రం దీనిపై స్పందించింది. ఆ ఫొటోల్లో ఉన్నది భారతీయులు కారని స్పష్టంచేసింది. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి చెందిన పీఐబీ ఫ్యాక్ట్‌చెక్ డిపార్ట్‌మెంట్ ఆ ఫొటోలపై నిజ నిర్ధరణ పక్రియ చేపట్టింది. అందులో అవి 'ఫేక్' అని తేలినట్లు పీఐబీ వెల్లడించింది.

## విసిల నియామకంలో యూజిసి పెత్తనం సరికాదు

(మొదటి తరువాయి)

గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా కొత్త మార్గదర్శకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. 'నూతన నిబంధనల వల్ల ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులకు నష్టం జరుగుతుంది. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం అధీనంలోకి తీసుకోవాలనుకుంటున్నారు. యూజీసీ నిబంధనల అభ్యంతరాలపై 6 పేజీలతో నివేదిక ఇచ్చాం. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా నిర్ణయం తీసుకోవద్దని విన్నవించాం. మరోవైపు ఎన్‌హెచ్-365బి రహదారిని పొడిగించాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరామని కేటీఆర్ తెలిపారు.ె కటిఆర్ నేతృత్వంలోని బీఆర్ఎస్ నేతల బృందం ఢిల్లీలో కేంద్రమంత్రులను కలిసింది. యూజీసీ ముసాయిదా నిబంధనలపై కేంద్రానికి బీఆర్ఎస్ నేతలు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌కు వినతిపత్రం సమర్పించింది. ఆ తర్వాత 365బీ జాతీయ రహదారిని సూర్యాపేట-సిరిసిల్ల రహదారిని కోరుట్ల వరకు విస్తరించాలంటూ నితిన్ గడ్కరీని కోరింది. అనంతరం కేటీఆర్ మీడియాతో మాట్లాడారు. యూజీసీ నిబంధనల పేరుతో రాష్ట్రాల హక్కులను హరిస్తున్నారని ఆరోపించారు. నూతన నిబంధనలతో విద్యార్థులకు నష్టం జరుగుతుందన్నారు. మా అభిప్రాయాలు తెలియజేసేందుకు కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్‌ను కలిసినట్లు తెలిపారు. రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో వీసీల నియామకానికి సంబంధించిన సెర్చ్ కమిటీల బాధ్యతను రాష్ట్ర గవర్నర్ల ద్వారా కేంద్రం నియంత్రించడం రాజ్యాంగ స్ఫూర్తికి విరూద్ధమన్నారు. సెర్చ్ కమిటీల బాధ్యతలను గవర్నర్‌కు అప్పగించేలా నిబంధనలు రూపొందించారన్నారు. సమాఖ్య స్ఫూర్తిని దెబ్బతీసేలా వ్యవహరిస్తూ.. కొత్త నిబంధనలు రూపొందించారని.. గవర్నర్ల ద్వారా వర్సిటీలను కేంద్రం తమ ఆధీనంలోకి తీసుకోవాలని అనుకుంటుందని ఆరోపించారు. నూతన నిబంధనలతో ఎస్సీ, ఎస్టీ, బీసీ విద్యార్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. యూజీసీ నిబంధనలపై అభ్యంతరాలను ఆరు పేజీలతో నివేదిక కేంద్రమంత్రికి ఇచ్చినట్లు వివరించారు.

## తెలంగాణకు గుడ్‌న్యూస్ చెప్పిన కేంద్రం

(మొదటి తరువాయి)

అర్హత పొందింది. అంతే కాకుండా.. మోటార్ వెహికల్ ట్యాక్స్ కన్సెషన్ పథకం కింద తెలంగాణ రూ.50 కోట్లు అర్హత సాధించింది. మైల్ స్టోన్ -2 కింద రాష్ట్ర ప్రభుత్వం 15 సంవత్సరాలు పైబడిన రవాణా వాహనాలను తొలగించేందుకు స్క్రాపింగ్ ప్రణాళికను పంపించింది. ఈ స్క్రాపింగ్ పథకంతో మరో రూ.75 కోట్లు అర్హత సాధించింది. రాష్ట్రంలోని మొత్తం జిల్లాలలో 21 జిల్లాలు ప్రాధాన్యతగా తీసుకుని పని చేయడం ద్వారా తెలంగాణ రూ.31.5 కోట్లు అర్హత పొందింది. ప్రాధాన్యత లేని జిల్లాలకు రూ.20 కోట్లు పొందేందుకు అర్హత పొందింది. ఈ మైలురాయి కింద మొత్తం అర్హత కలిగిన ప్రోత్సాహకం రూ.51.5 కోట్లు. ఈ ఆర్థిక సాయం రాష్ట్రంలో రవాణా రంగం అభివృద్ధికి ఉపయోగపడనుంది. ఇంతలో హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని తెలంగాణ రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లా కేంద్రానికి అనుసంధానించే లింక్ రోడ్డు, జిల్లా కేంద్రం నుంచి రాష్ట్ర రాజధానితో అనుసంధానించే రోడ్లు, ప్రస్తుత రహదారి మౌలిక సదుపాయాల అప్ గ్రేడ్ అనే మూడు విభాగాలుగా వర్గీకరించబడిన పనులను చేపట్టడంలో నియమాలను పాటించాలని మంత్రి అధికారులను కోరారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద రోడ్లకు సంబంధించిన వివరణాత్మక ప్రాజెక్టు నివేదికలను సిద్ధం చేయడానికి కన్సల్టెంట్లను గుర్తించాలని ఆదేశించారు. అధ్వాన్నంగా ఉన్న రోడ్లకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆయన అన్నారు. హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ కింద చేపట్టిన రోడ్ల పురోగతిని సమీక్షించడానికి సీనియర్ ఆర్ అండ్ బీ అధికారులతో సమావేశమైన మంత్రి.. ఈ మేరకు ఆదేశాలు జారీ చేశారు.

## అంబేడ్కనను ఏనాడూ గౌరవించని కాంగ్రెస్

(మొదటి తరువాయి)

రాష్ట్రపతి ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై రాజ్యసభలో ప్రధాని నరేంద్ర మోడీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీని మారోసారి టార్గెట్ చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చెప్పినదంతా.. కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించేదని అన్నారు.. బీఆర్ అంబేద్కర్ ఆశయాలను కాంగ్రెస్ దుర్వినియోగం చేసిందని ఆరోపించారు, సామాజిక సంస్కర్త పట్ల ఆ పార్టీ దారుణంగా ప్రవర్తించిందన్నారు.. అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఎప్పుడూ గౌరవించలేదు.. అంబేద్కర్‌ను ఓడించేందుకు కుట్రలు చేసిందని విమర్శించారు.. కానీ, ఇప్పుడు ఓట్ల కోసం జై భీమ్ నినాదాలు చేస్తోంది.. కాంగ్రెస్ రంగులు మార్చే పార్టీ అని దుయ్యబట్టారు.. ఎస్సీ, ఎస్టీల ఆర్థిక వెనుకబాటు తనాన్ని అంబేద్కర్ తొలగించాలని అన్నారు.. కానీ, కాంగ్రెస్ ఆ పని చేయలేకపోయిందన్నారు.. కాంగ్రెస్ బీఆర్ అంబేద్కర్‌తో దారుణంగా వ్యవహరించింది? వారు ఆయనను వ్యతిరేకించారు.. బాబాసాహెబ్ చెప్పినదంతా కాంగ్రెస్‌ను వ్యతిరేకించేది అని ప్రధాని మోడీ అన్నారు. ప్రతిదానికీ డాక్యుమెంట్స్ ఎవిడెన్స్ ఉన్నాయి.. వాటిని ధృవీకరించవచ్చన్న ఆయన.. ఎన్నికల్లో బాబాసాహెబ్ ఓడిపోయేలా కాంగ్రెస్ ఎటువంటి రాయిని వదిలిపెట్టలేదన్నారు.. ఎందుకంటే వారు ఆయనను సహించలేక పోయారు. భారతరత్నకు ఆయన అర్హుడని భావించలేదు అంటూ ఫైర్ అయ్యారు.. సబ్ కా సాత్ కాంగ్రెస్‌కు సాధ్యం కాదు అని స్పష్టం చేశారు.. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అనేది కాంగ్రెస్ పార్టీకి అర్థం కాని విషయం అని పేర్కొన్నారు.. కాంగ్రెస్ విషయానికొస్తే? వారు సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ ఆశించడం పెద్ద తప్పు? అది వారి ఆలోచనలకు అతీతమైనది.. వారి రోడ్ మ్యాప్ కు కూడా సరిపోదు.. ఎందుకంటే అది ఒక పెద్ద పార్టీ.. ఒక రాజవంశానికి అంకితం చేయబడింది కాబట్టి.. వారికి సబ్ కా సాథ్ సబ్ కా వికాస్ సాధ్యం కాదు అని విమర్శించారు.

## యూజిసి నిబంధనలు దేశ సంస్కృతిపై దాడి

(మొదటి తరువాయి)

ఒకే చరిత్ర, ఒకే సంప్రదాయం, ఒకే భాష విధించాలనే ఆలోచనతోనే వారు రాజ్యాంగంపై దాడి చేస్తున్నారని అన్నారు. వివిధ రాష్ట్రాల విద్యా వ్యవస్థపై వారు చేస్తున్న ఈ ప్రయత్నం తమ ఎంజెడాను ముందుకుతీసుకెళ్లేందుకే అని రాహుల్ విమర్శించారు. యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ ప్రవేశపెట్టిన నూతన ముసాయిదా నిబంధనలు భాజపాయేతర రాష్ట్రాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న సంగతి తెలిసిందే. ఈనేపథ్యంలో ముసాయిదాకు వ్యతిరేకంగా డీఎంకే విద్యార్థి విభాగం గురువారం దిల్లీలో జంతర్ మంతర్ వద్ద నిరసనలకు దిగింది. ఈ నిరసనలో డీఎంకే ఎంపీ కనిమొళి కరుణానిధితో పాటు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, సమాజ్‌వాది పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్ పాల్గొన్నారు. యూజీసీ ప్రవేశపెట్టిన ముసాయిదాను తాము వ్యతిరేకిస్తున్నట్లు అఖిలేశ్ యాదవ్ తెలిపారు. ఈ నూతన విధానం యూనివర్శిటీలను పారిశ్రామికవేత్తలకు అప్పగించే కుట్రగా ఆయన పేర్కొన్నారు. ఈ విధానానికి తాము ఎప్పటికీ మద్దతు ఇవ్వబోమన్నారు. వర్శిటీలు, కళాశాలల్లో అధ్యాపకులు, బోధనా సిబ్బంది నియామకం, పదోన్నతి కనీస అర్హతలు, ఉన్నత విద్యలో ప్రమాణాల నిర్వహణకు మార్గదర్శకాలు-2025 పేరిట యూజీసీ ఇటీవల ఓ ముసాయిదాను విడుదల చేసింది. అందులోని పలు అంశాలు బాగా వివాదాస్పదమవుతున్నాయి. ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల అధిపతులైన ఉపకులపతుల నియామకం రాష్ట్ర ప్రభుత్వ అధికార పరిధిలో ఉంది. నూతన ముసాయిదా ప్రకారం ఆ అధికారం ఛాన్సలర్లుగా ఉన్న గవర్నర్ల చేతుల్లోకి వెళ్తుంది. ఈ మార్పును భాజపాయేతర రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్రంగా నిరసిస్తున్నాయి. తమిళనాడు, కేరళ వంటివి ఈ ముసాయిదాను వ్యతిరేకిస్తూ చట్టసభల్లో తీర్మానం కూడా చేశాయి.

## కులగణనపై విపక్షాల విమర్శలు తిప్పికొట్టాలి

(మొదటి తరువాయి)

ఎమ్మెల్యేలు డిన్నర్ సమావేశాలు నిర్వహించుకోవటం తప్పేమీ కాదని కూడా అన్నారు. సీఎల్పీ సమావేశం ముగిసిన అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మీడియాతో మాట్లాడారు. ఈ భేటీలో స్థానిక సంస్థల ఎన్నికలు, ఎస్సీ వర్గీకరణ, కులగణన సర్వే, బడ్జెట్ అంశాలపై ప్రధానంగా చర్చించామని తెలిపారు. 'స్థానిక సంస్థల ఎన్నికల వ్యూహం, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై చర్చించాం. సమావేశంలో ఎమ్మెల్యేలు కూడా వారి అభిప్రాయాలు చెప్పారు. పథకాలను ప్రజలకు వివరించాలని సీఎం సూచించారు. సుమారు మూడు గంటలకు పైగా సుదీర్ఘంగా జరిగిన ఈ సమావేశంలో పలు అంశాలను చర్చించామని అన్నారు. ఈ క్రమంలో సమావేశంలో చర్చించిన అంశాల గురించి కీలక వ్యాఖ్యలు చేశారు. .స్వతంత్ర భారతదేశ చరిత్రలో మొదటిసారిగా కులగణన చేపట్టామని... రాహుల్ గాంధీ ఆశయం మేరకు పరిపూర్ణంగా సర్వే చేసి ఎవరు ఎంత సంఖ్యలో ఉన్నారో తేల్చామని అన్నారు. వాస్తవాలు తెలియక బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తోందని అన్నారు. బీఆర్ఎస్ బీసీ సంఘాలను తప్పుదోవ పట్టిస్తోందని మండిపడ్డారు. చాలా అంశాలపై సీఎల్పీ సమావేశం జరిగిందని.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై డిప్యూటీ సీఎం భట్టి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని అన్నారు. సూర్యాపేటలో కులగణన జరిగిన తీరుపై బహిరంగ సభ నిర్వహించ నున్నామని.. ఈ సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలను ఆహ్వానించటానికి ఢిల్లీ వెళ్తున్నామని అన్నారు. ఈ సమావేశం ద్వారా ఎమ్మెల్యేలకు ఉన్న అనుమానాలు నివృత్తి చేశామని అన్నారు. బీజేపీ పెద్దలను ప్రసన్నం చేసుకునేందుకే కేటిఆర్ ఢిల్లీ వెళ్లారని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

## 12 నుంచి మినీమేడారం జాతర

(మొదటి తరువాయి)

సంగతి తెలిసిందే. ములుగు జిల్లా తాడ్వాయి మండలం మేడారం ఈ నెల 12 నుంచి మినీ మేడారం జాతర ప్రారంభం కానుంది. ఫిబ్రవరి 12 నుంచి 15 వరకు 4 రోజుల పాటు మినీ మేడార జాతర జరగనుంది. బుధవారం మినీ మేడారం జాతరకు అంకురార్పణ జరిగింది. అంటే జాతర ప్రారంభానికి సరిగ్గా వారం రోజుల ముందు గుడి మెలిగె, మండ మెలిగె పండుగను నిర్వహిస్తుంటారు. ఈ నెల 12న జాతర ప్రారంభం కానుండటంతో పూజారులు బుధవారం గుడి మెలిగె పండుగకు శ్రీకారం చుట్టారు. బుధవారం మేడారంలో గల సమక్క ఆలయంలో సిద్ధబోయిన వంశస్థులు, కన్నెపల్లిలోని సారలమ్మ ఆలయంలో కాక వంశీయులు గుడి మెలిగె పండుగను నిర్వహించారు. ఈ గుడి మెలిగె పండుగలో భాగంగా పూజారులు గుడిని శుద్ధి చేయడంతో పాటు వారి కుటుంబ సభ్యులతో కలిసి డోలు వాయిద్యాలతో అటవీప్రాంతంలోకి వెళ్లి గుట్టగడ్డిని తీసుకువచ్చారు. గడ్డికి పసుపు, కుంకుమలతో పూజలు చేసిన అనంతరం పూజామందిరాన్ని అలంకరించారు. ఈ మండమెలిగె, గుడి మెలిగె పండుగతో మినీ మేడారం జాతర ప్రారంభమైనట్లేనని పూజారులు వెల్లడించారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# పరీక్షల సమయంలో ప్రణాళిక బద్ధంగా ముందుకు పోవాలి

-ఫలితంగా ఊహించని ఫలితాలు వస్తాయి
-అత్యధిక మార్కులు సాధించాలనే తపన ఉండాలి
-విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్
-కెరీర్ గైడెన్స్ పై సంపూర్ణ విశ్లేషణ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 7(తరంగాలు):**
కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోగల రామవరం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం 10వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షల ఎలా సిద్ధమవ్వాలో ప్రాముఖ్యత వివరించడంతోపాటు పదవ తరగతి అనంతరం ఉండే సకల చదువులు ట్రైనింగ్ ల విషయాలపై ప్రధానోపాధ్యాయులు విద్యాశాఖ అధికారి డాక్టర్ ప్రభు దయాల్ పూర్తిస్థాయిలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి విద్యా జీవితంలో పదో తరగతి మొదటి మైలురాయని పేర్కొన్నారు. విద్యార్థులు పూర్తి శ్రద్ధ శక్తులతో ఆత్మవిశ్వాసంతో పరీక్షలకు సిద్ధపడితే మంచి ఫలితాలు వాటంతట అవే వస్తాయన్నారు. తల్లిదండ్రుల ఉపాధ్యాయుల దీవెనలతో వారి ఆశలను వమ్ము చేయకుండా ప్రణాళిక బద్ధంగా ఇష్టమయ్యే రీతుల్లో కొద్దికాలం శ్రమిస్తే అద్భుత ఫలితాలను సులభంగా సాధించవచ్చన్నారు. కెరీర్ గైడెన్స్ వివరణను ఫ్లో చార్ట్ ద్వారా విశ్లేషించారు. పాఠశాలలో ప్రత్యేకంగా అందించిన స్టడీ మెటీరియల్ రోజువారి ప్రత్యేక ప్రశ్నలను అర్థం చేసుకోవాలని సూచించారు. ఎలాంటి ప్రభావాలకు ఆవేశాలకు లోను కాకుండా మనో నిబ్బరంతో స్థిర నిశ్చయంతో చదవాలన్నారు. దీనికై సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు. సబ్జెక్టు విషయాల్లో ఏవేని సందేహాలు వస్తే వెంటనే నివృత్తి చేసుకోవాలన్నారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో తరగతి ఇంచార్జి టీచర్లు, సబ్జెక్టు టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు స్థానిక ఎన్నికల్లో టికెట్లు కేటాయించాలి

-చిన్నగూడూరు జెడ్పీటిసిగా కమ్మగాని కృష్ణమూర్తికి అవకాశం ఇవ్వాలి...
-డీసీసీ అధ్యక్షుడు భరత్ చాంద్రారెడ్డికి వినతిపత్రం అందజేసిన ఉద్యమకారులు....
-సానుకూలంగా స్పందించిన భరత్ చంద్రారెడ్డి....



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
తెలంగాణ ఉద్యమకారుడు కమ్మగాని కృష్ణమూర్తికి చిన్నగూడూరు జెడ్పిటిసి టికెట్ కేటాయించాలని తెలంగాణ ఉద్యమకారులు డిసిసి అధ్యక్షుడు భరత్ చంద్రారెడ్డికి వినతిపత్రం అందచేశారు. సానుకూలంగా స్పందించిన భరత్ బాబు తప్పకుండా వచ్చే స్థానిక ఎన్నికల్లో ఉద్యమకారులకు పెద్దపీట వేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఉద్యమనేత, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు శంతన్ రామరాజు మాట్లాడుతూ ఎందరో విద్యార్థులు, మేధావుల బలిదానాల పునాదులపై ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే ఉద్యమకారులకు గుర్తింపు లభించిందన్నారు. నాడు ఉద్యమ ద్రోహులు పదవులు అనుభవిస్తుంటే మేము జైళ్ళు, పోలీస్ స్టేషన్లు, కోర్టుల చుట్టూ తిరిగామని వాపోయారు. తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ ఆశీస్సులతో ఉద్యమకారులకు కాంగ్రెస్ అండగా ఉందని ఆనందం వ్యక్తంచేశారు. తెలంగాణ ఉద్యమంలో ఆర్థికంగా, శారీరకంగానే కాకుండా విలువైన సమయాన్ని కోల్పోయి లాఠీ దెబ్బలు తిన్న కమ్మగాని కృష్ణమూర్తికి చిన్నగూడూరు జెడ్పిటిసి టికెట్ కేటాయించడంలో న్యాయముందన్నారు. ఉద్యమంలో నమోదైన కేసుల మూలంగా ఉన్నత చదువులు చదివినా కూడా ఉద్యోగం రాక ప్రైవేటు పాఠశాల నిర్వహించుకుంటున్నాడన్నారు. తెలంగాణ ఉద్యమంలోనే కాకుండా జిల్లా ఉద్యమంలోనూ పాల్గొని ఎన్నో సమాజిక కార్యక్రమాలు నిర్వహిస్తున్న ఘనత కామ్నగానీదని ప్రశంసించారు. చిన్నగూడూరులోని జయ్యారం గ్రామానికి చెందిన కమ్మగాని నిరంతరం ప్రజా సమస్యలపై కొట్లాడుతూ నిరుద్యోగ యువత ఉపాధి కోసం ఎన్నో పోరాటాలు చేసారన్నారు. తన పాఠశాలలో ఎంతోమంది పేద విద్యార్థులకు ఉచితంగా విధ్యనందిస్తున్నారని అభినందించారు. నాటి ఉద్యమ జేఏసీలో భాగస్వామిగా తెలంగాణ కోసం తపించిన వీరకిశోరం కమ్మగాని యువతకు స్ఫూర్తిగా నిలిచారన్నారు. కాంగ్రెస్ పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తూ డా. రాంచంద్రు నాయక్, డా. మురళీ నాయక్ గెలుపులో కీలక భూమిక పోషించాడన్నారు. పార్టీలో కార్యకర్తకు ఏకష్టమొచ్చినా నేనున్నానంటూ తనస్థాయిలో సహాయం చేస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపిన నిబద్ధతగల నాయకుదన్నారు. కమ్మగానీలాంటి ఉద్యమకారులకు కాంగ్రెస్ తోనే న్యాయం జరుగుతుందనే పూర్తి విశ్వాసం తమకుందన్నారు. ఈసందర్భంగా కమ్మగాని కృష్ణమూర్తి మాట్లాడుతూ మలిదశ తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం దారపోసిన నాలాంటి ఉద్యమకారులకు రాజకీయంగా అవకాశం కల్పించాలన్నారు. నాకు తప్పకుండా చిన్నగూడూరు జెడ్పిటిసి టికెట్ కేటాయించి ప్రజలకు సేవచేసే అవకాశం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. ఇంకా ఈకార్యక్రమంలో మలిదశ తెలంగాణ ఉద్యమకారులు నారాయణ్ సింగ్, సోమారపు వీరస్వామి, గుంజె హన్మంతు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు నీరుటి లక్ష్మి నారాయణ, గంద్రాతి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేతనాల్లో కోత వద్దు

-సమస్యల పరిష్కరించే వరకు పోరు ఆగదు
-సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 6(తరంగాలు):**
గతంలో గ్రామ పంచాయతీ కార్మికులకు చెల్లించిన వేతనాల విధానాన్ని అమలు చేయడంతో పాటు ఇతర సమస్యలను పరిష్కరించాలని పంచాయితీ కార్మికుల పొట్ట కొడితే చూస్తూ ఊరుకోమని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏజె రమేష్ హెచ్చరించారు. గురువారం ఆరవ రోజు చేరిన గ్రామ పంచాయితీ కార్మికుల సమ్మె శిబిరాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కార్మికుల పోరాటానికి సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలుపుతుందన్నారు. సీఐటీయూ కార్మిక సంఘాల పోరాటాల ఫలితంగా ప్రతి నెల రూ.12,500 ఫిక్స్డ్ వేతనం ఇస్తున్నారని అయిన కూడా రోజంతా కష్ట పడి పనిచేస్తూ గ్రామాలన్నీ శుభ్రతగా ఉంచుతూ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుతూ గ్రామాల అభివృద్ధికి తోడ్పడుతున్న కార్మికులకు చాలి చాలని వేతనాలు సరిపోక జీవితాలను వెళ్లదీస్తున్న వారికి అధికారులు అండగా ఉండకుండా గత నెల నుండి పాలకవర్గం లేదు అనే తప్పుడు నిర్ణయాలతో జీతాలు తగ్గిస్తూ రూ.9500 ఇస్తామని చెప్పడం కార్మికుల పొట్ట కొట్టడమే అవుతుందని అన్నారు. ఇలా అధికారులు తీసుకున్న నిర్ణయం సరైంది కాదని, తప్పుడు నిర్ణయాలతో కార్మికుల బతుకులు ఆగం చేస్తే ప్రతిఘటన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. లక్ష్మీదేవిపల్లి మండల కేంద్రంలో ఉన్న ఆరు పంచాయితీల కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె సమస్య పరిష్కారం అయ్యేవరకు కొనసాగించే అవకాశం ఉందని అన్నారు. రాష్ట్ర వ్యాప్త ఉద్యమానికి ఆదర్శంగా నిలబడాలని కోరారు. శిబిరాన్ని సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది. మద్దతు తెలిపిన వారిలో సీఐటీయూ భూక్యా రమేష్ ఉన్నారు.

# జాతీయ క్షయ నివారణ కార్యక్రమం పై సమీక్ష





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
జాతీయ క్షయ నివారణ పై గురువారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో క్షయ వ్యాధి నోడల్ పర్సన్స్, ల్యాబ్ టెక్నీషియన్, టీబీ సూపర్వైజర్లతో జిల్లా వైద్యా శాఖ అధికారి డాక్టర్ మురళీధర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు వారాల నుంచి దగ్గు ఉన్నచో తెమడ పరీక్ష చేయించాలని, ప్రతి నెల స్క్రీనింగ్ క్యాంపులు ఏర్పాటు చేసి, క్షయ వ్యాధి గ్రస్తులను గుర్తించాలని, క్షయ వ్యాధి ఉన్న వారు, ఆరు నెలలు మందులు వాడిన చో క్షయ నయమవునని, వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కోసము ప్రతినెల క్షయ వ్యాధిగ్రస్తునికి 500 రూపాయలు కూడా ఇవ్వడం జరుగుతుందని,ప్రజలందరికీ అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా పుట్టగానే బీసీజీ వ్యాక్సిన్ టీకా వేయించాలని ప్రతి ఆశ కార్యకర్త ఆరోగ్య కార్యకర్త ప్రజల్లో అవగాహన కల్పించాలని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయ్ కుమార్, డాక్టర్ శ్రవణ్ కుమార్, కె.వి రాజు హెల్త్ ఎడ్యుకేటర్, హెచ్ ఈవో రామకృష్ణ, నీలిమ శ్వేత, అశోక్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# పాత పద్ధతిలోనే కార్మికులకు జీతాలు చెల్లించాలి

-లక్ష్మీదేవిపల్లి బిజెపి మండల అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 6(తరంగాలు):**
గ్రామ పంచాయతీలలో పనిచేసే పారిశుద్ధ్య కార్మికులకు పాత పద్ధతిలోని జీతాలు చెల్లించాలని లక్ష్మీదేవిపల్లి మండల బిజెపి అధ్యక్షులు మాలోత్ గాంధీ నాయక్ డిమాండ్ చేశారు. లక్ష్మీదేవిపల్లి మండలం ప్రధాన సెంటర్లో సమస్యల పరిష్కారం కోసం చేస్తున్న కార్మికుల సమ్మె శిబిరాన్ని గురువారం ఆయన సందర్శించి మద్దతు తెలిపి మాట్లాడారు. సమస్యల పరిష్కారంతో పాటు జీతాలు చెల్లింపు విషయంలో గత కొద్దిరోజులుగా కార్మికుల సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరమన్నారు. గతంలో జీతాలు చెల్లించిన విధానాన్ని ఇప్పుడున్న ప్రభుత్వం అమలు చేయకుండా తక్కువ వేతనాలు ఇస్తుందని తెలిపారు. వేతనాలు తక్కువ ఇవ్వడం వల్ల కుటుంబ జీవనం అగమ్య గోచారంగా మారిందని పేర్కొన్నారు. కాంగ్రెస్ సర్కార్ జీతాలలో కోతలు విధించడం సరైన కాదన్నారు. కార్మికుల శ్రమకు తగ్గట్టుగా వేతనాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ శ్రీ సాయిబాబా మందిరంలో అన్న ప్రసాద వితరణ.





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణంలోని శ్రీ సాయి మందిరంలో శ్రీ సాయి మందిర సేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో బడి పిల్లలకు, రోజువారి కూలీలకు, రిక్షా కార్మికులకు బిక్షాటకు, మరియు భక్తులకు 800 మందికి అన్నప్రసాద వితరణ నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ వందనం కమల్ కుమార్, కోశాధికారి రామకృష్ణ, వైస్ చైర్మన్ భువనగిరి నాగేశ్వరరావు, సీనియర్ భక్తులు భువనగిరి రవీంద్ర గుప్తా పులుమాటి రాజగోపాల్ ఆనంద్ గుప్తా కొదుమూరి శివకుమార్ బదిరిశెట్టి నారాయణరావు పులి మాటి ఫణి కుమార్ మాధవరపు ప్రదీప్ మరియు మహిళా భక్తులు నర్మదా సుజాత సాయిలత స్వప్న సుకన్య మంజుల సుమతి చంద్రకళ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేశారు.

# మహబూబాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ఆకస్మిక తనిఖీ

**-మహబూబాబాద్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేసిన, కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్..**





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**

మహబూబాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రినీ ఆకస్మికంగా తనిఖీ చేసి, డిఈఐసి కేంద్రాన్ని పరిశీలించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఆర్బీఎస్కె ఆధ్వర్యంలో నడిచే (డిఈఐసి)ని తక్షణమే సేవలను ప్రారంభించాలని పిల్లలకు కావాల్సిన ఫిజియోథెరపీ, డెంటల్, తదితర సౌకర్యాలను కల్పించాలని సంబంధిత వైద్య అధికారులకు సూచించారు, ఆస్పత్రిలో డయాలసిస్ పేషెంట్లకు ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు చర్యలు తీసుకోవాలని, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ తొర్రూరు లో డయాలసిస్ సెంటర్ మిషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరారు, ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారికి ఎలాంటి ఆటంకాలు లేకుండా వైద్య సేవలు అందించాలని, సూచించారు, ఈ తనిఖీలో ఆయన వెంట జిల్లా ఆసుపత్రి రెసిడెంట్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డాక్టర్ హర్షవర్ధన్, సంబంధిత సిబ్బంది ఉన్నారు..

# ట్రైన్ లో నుండి జారిపడ్డ వ్యక్తికి తీవ్ర గాయాలు



**కేసముద్రం, ఫిబ్రవరి 6, (తరంగాలు)**

ప్రయాణిస్తున్న ట్రైన్ లో నుండి ప్రమాదవశాత్తు జారిపడ్డ ఘటన కేసముద్రం మండలం ఇంటికన్నె సమీపంలో ఘటన జరిగింది. కోగిల అరవింద్, తండ్రి శంకర్, వయస్సు-24 సంవత్సరాలు, ఎస్సీ మాదిగ, విద్యార్థి-ఖమ్మంలోని మ్యాక్స్ కాలేజీ నందు డిఫార్మసీ- థర్డ్ ఇయర్ పరకాల హనుమకొండ. అను వ్యక్తి ఖమ్మం నుండి వరంగల్ వచ్చుటకు ట్రైన్ నెంబర్ 12713 శాతవాహన ఎక్స్ప్రెస్ ఎక్కి ప్రయాణం చేయుచు మార్గమధ్యన ఇంటికన్నె రైల్వే స్టేషన్ సమీపాన తాను ప్రయాణం చేస్తున్న రైలు బండి నుండి ప్రమాదవశాత్తు జారి పడినట్టు తెలిపారు. ఈ ఘటనలో ప్రమాదానికి గురైన వ్యక్తికి ఎడమకాలు మోకాలు వరకు తెగి, కుడి పాదం తెగి, ఎడమ చేయి వేళ్ళు తెగి ఇతర శరీర భాగాలకు రక్త గాయాలు కాగా ట్రాక్ పక్కన పడి ఉండగా 108 అంబులెన్స్ ద్వారా చికిత్స నిమిత్తం వరంగల్ ఎంజీఎం హాస్పిటల్ కు అక్కడ డాక్టర్ల సూచన మేరకు గార్డియన్ హాస్పిటల్ లో చేర్పించారని తెలిపారు.

# ముఖ్యమంత్రి సహాయనిధి 32వేల చెక్కు అందుచేత



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):**

యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం లక్ష్మాపురం గ్రామం గురువారం రోజున బత్తుల బక్క మల్లయ్యకి 32వేల రూపాయల చెక్కు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎంఎల్ఏ వేముల వీరేశం, రామాన్నపేట మండల కాంగ్రెస్ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డిల సహకారంతో మంజూరైన చెక్కును పంపిణి చేసిన యువ నాయకులు బత్తుల నవీన్ కుమార్ (పల్ల). ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ అనంతచారి, బిమగాని కృష్ణయ్య, తునికేశి శ్రీనివాస్ రెడ్డి,బత్తుల పెద్దోళ్ల మల్లేశం, మెండే కృష్ణా, దాసరి మల్లేశం, యూత్ నాయకులు దిండు శ్రవణ్ కుమార్, దొంత్రబోయిన గణేష్, కొమ్ము ప్రశాంత్, తొర్పునూరి దేవేందర్ తదితరులు పాల్గోన్నారు.

# జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి






**-జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 6(తరంగాలు):**

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అధికారులను ఆదేశించారు. గురువారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఈ నెల 10వ తేదీన నిర్వహించనున్న జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం రోజున 1 నుండి 19 సంవత్సరాల వయసు గల వారందరికీ నులిపురుగులను నివారించే ఆల్బెండజోల్ మాత్రలను అందించాలన్నారు. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ గిరిజన ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలలో ప్రతి విద్యార్థులకు మాత్రలు అందించాలని సూచించారు. ఈ మాత్రల ద్వారా పిల్లల్లో రక్తహీనత బుద్ధిమధ్యం నివారించవచ్చు చదువుల పట్ల ఏకాగ్రత పెంపొందుతుందన్నారు. విద్యాశాఖ ఏఎన్ఎం అంగన్వాడీలు సమన్వయంగా పనిచేసి జిల్లాలోని విద్యార్థులందరికీ మాత్రలను అందివ్వాలన్నారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులు అంగన్వాడి పిల్లలకు మాత్రలు అందించాలన్నారు. అంగన్వాడి టీచర్లకు శిక్షణ ఇచ్చి వయసుల వారీగా మాత్రల డోస్ ఇవ్వాలన్నారు. భోజనం తర్వాతనే ఆల్బెండజోల్ మాత్రలు వేయించాలన్నారు. మాత్రలు వేసే ప్రదేశంలో తగినంత త్రాగునీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. జిల్లాలో 336,212 మంది ఒకటి నుంచి 19 సంవత్సరాల వయసు గల వారు ఉన్నారని ఆయన తెలిపారు. వారి అందరికీ మాత్రలు అందించాలని తెలిపారు. ప్రత్యేక షెడ్యూల్ ని ఏర్పరచుకొని నులిపురుగుల నిర్మూలన మాత్రలు అందివ్వాలన్నారు. ప్రజలకు అర్బెండజోల్ మాత్రల ఉపయోగాలపై కళా జాతర బృందాలు మహిళా సమాఖ్యల ద్వారా విస్తృత అవగాహన కల్పించి పిల్లలందరూ మాత్రలు తీసుకునేలా ప్రోత్సహించాలన్నారు. 10వ తేదీన మాత్రలు తీసుకొని వారికి 17వ తేదీన మాప్ ఆఫ్ డే నిర్వహించి మాత్రలు అందించాలన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలు అన్ని విద్యార్థులకు మాత్రలు అందేలా చూడాలని అనంతరం నివేదికలు సమర్పించాలని అన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేసి నులిపురుగుల నిర్మూలలకు కృషి చేయాలని కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, వైద్య శాఖ అధికారి భాస్కర్ నాయక్, డిసిహెచ్ఓ రవిబాబు, మహిళా, శిశు వయోవృద్ధుల సంక్షేమ అధికారి స్వర్ణలత లెనీనా, బీసీ సంక్షేమ అధికారి ఇందిరా, ఎస్సీ డెవలప్మెంట్ అధికారి అనసూయ, జిల్లా ఇంటర్మీడియట్ అధికారి వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమంపై దృష్టి పెట్టండి

**-ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు**
**-సింగరేణిలో రాజకీయం జోక్యం పెరిగింది**
**-గుర్తింపు సంఘానికి విలువలేదు**
**-ఏఐటీయూసీ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి రాజ్ కుమార్**




**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 6(తరంగాలు):**

సింగరేణి కాలరీస్ కంపెనీలో కార్మికుల సంక్షేమపై దృష్టి పెట్టడమే కాకుండా పరిపాలన సక్రమంగా జరిగే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) గౌరవాధ్యక్షులు కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. చుంచుపల్లి మండలం బాబు క్యాంపు ఏరియా పరిధిలో ఉన్న సిపిఐ కార్యాలయం(రజబ్ అలీ భవన్)లో సింగరేణి గుర్తింపు సంఘం ఏఐటీయూసీ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ సింగరేణి కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని పేర్కొన్నారు. కార్మికుల సొంతింటి కళను తీర్చేందుకు యాజమాన్యం ముందు పడాలని కోరారు. అనంతరం యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు వాసిరెడ్డి సీతారామయ్య, రాజ్ కుమార్ లు మాట్లాడుతూ సింగరేణిలో గుర్తింపు సంఘానికి విలువ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా రాజకీయ జోక్యం విపరీతంగా పెరిగిందన్నారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ పాలనలో సింగరేణి ఎలా ఉందో ఈ ప్రభుత్వంలో కూడా అలానే ఉందని తెలిపారు. సింగరేణి అభివృద్ధి విషయంలో కార్మికుల సంక్షేమ పట్ల ఇటు ప్రభుత్వం అటు యాజమాన్యం తీరు సరిగ్గా లేదని మండిపడ్డారు. కంపెనీ పట్ల గత చైర్మన్ విధానాలనే ఇప్పుడున్న చైర్మన్ అవలంబిస్తున్నారని అసహనం వ్యక్తం చేశారు. సింగరేణిలో కూడా కోడ్ ఆఫ్ డిస్నేన్ అమలు కావడంలేదని తెలిపారు. కొత్త గనుల ప్రారంభ విషయంలో యాజమాన్యం సరైన స్పందనలేదని విమర్శించారు. కొత్తగానులు ప్రారంభిస్తే అనేకమందికి ఉద్యోగాలు ఉపాధి దొరుకుతుందన్నారు. సింగరేణి పరిరక్షణ కోసం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఏఐటియుసి బ్రాంచ్ కార్యదర్శులు వట్టికొండ మల్లికార్జున్ రావు, రమణమూర్తి తోపాటు సిపిఐ నాయకులు పాల్గొన్నారు.

# క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయి







**-స్పోర్ట్స్ మీట్ ప్రారంభోత్సవంలో ఎస్పీ రోహిత్ రాజు**
**-ఘనంగా జిల్లా పోలీస్ యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025**

**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో ఫిబ్రవరి 6(తరంగాలు):**

క్రీడలు మానసిక ఉల్లాసానికి తోడ్పడతాయని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. జిల్లా పోలీసు హెడ్ క్వార్టర్స్ పరిధిలోని హేమచంద్రపురం నందు గల పెరేడ్ మైదానం నందు గురువారం జిల్లా పోలీసుల యాన్యువల్ స్పోర్ట్స్ మీట్-2025 ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో పనిచేసే పోలీస్ అధికారులు సిబ్బంది నిత్యం తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తిస్తున్నారని అన్నారు. విధుల నిర్వహణలో భాగంగా నిరంతరం ప్రజలకు సేవలు అందిస్తున్న పోలీసు అధికారులు సిబ్బందికి ఆటవిడుపు మానసికొల్లాసం కొరకు ఈ క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మూడు రోజుల పాటు జరగనున్న ఈ క్రీడలలో ఆసక్తిగల పోలీస్ అధికారులు సిబ్బంది పాల్గొంటారని తెలిపారు. క్రికెట్, వాలీబాల్, చెస్, క్యారమ్స్, టగ్ ఆఫ వార్, కబడ్డీ, షటిల్ బాడ్మింటన్,అథ్లెటిక్స్, 5 కిలోమీటర్ల పరుగు పందెం వంటి క్రీడలను నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. గెలుపోటములు సహజమని క్రీడాకారులందరూ స్పోర్టింగ్ స్పిరిట్ తో ఆడాలని అన్నారు. పోలీసు అధికారులు సిబ్బంది తమ తమ శారీరక సామర్థ్యాన్ని పెంచుకోవడానికి మానసికోల్లాసానికి ఏర్పాటుచేసిన ఈ క్రీడలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ స్పోర్ట్స్ మీట్ పేరెడ్ ఏర్పాట్లను అద్భుతంగా తయారుచేసిన అధికారులను అభినందించారు. అనంతరం ముందుగా హెూంగార్డ్స్ టీమ్ పాల్వంచ సబ్ డివిజన్ మధ్య జరిగిన వాలీబాల్ మ్యాచ్ ను టాస్ వేసి ఎస్పీ ప్రారంభించారు. జిల్లా పోలీస్ కార్యాలయ టీం ఇల్లందు సబ్ డివిజన్ టీమ్ ల మధ్య ఉత్కంటభరీతంగా జరిగిన క్రికెట్ మ్యాచ్ ను తిలకించారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బాలికలు చదువుతోపాటు క్రీడా,సామాజిక అంశాలు,ఆర్థిక అభివృద్ధి,స్వయం రక్షణలో ముందుండాలి







–మహబూబాబాద్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)..లెనిన్ వత్సల్ టోప్పో.

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
జాతీయ బాలిక దినోత్సవం-25, సందర్భంగా గురువారం కలెక్టరేట్ ప్రధాన సమావేశ మందిరంలో స్త్రీ, శిశు, సంక్షేమ, దివ్యాంగులు, వయోవృద్ధుల, సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై



కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు, సమాజంలో బాల బాలికలు సమానమని, బాలికలు అన్ని రంగాల్లో ఉన్నత స్థానాన్ని అధిరోహించాలని ఆకాంక్షించారు.జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని బేటి బచావో బేటి పడావో నినాదంతో పోస్టర్లు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో మాట్లాడుతూ..బాలికలు అన్ని వేళలా అప్రమత్తంగా ఉండాలని వారు లక్ష్యాన్ని నిర్దేశించుకుని, సాధన కొరకు కృషి చేయాలని, అధికారులంతా బాలికల అభ్యున్నతకి తోడ్పాటును అందించాలని సూచించారు. బాలికలో ఉన్న ప్రతిభను గుర్తించి, ప్రోత్సహించాలన్నారు. కౌమార దశలో ఉన్న ఆడపిల్లలకు సరైన దిశానిర్దేశం చేస్తూ బావిభారత పౌరులుగా తీర్చిద్దేందుకు కృషి చేయాలని ఆదేశించారు. ఆత్మవిశ్వాసంతో అన్ని రంగాల్లో విజయాలు సాధించాలని కోరారు. ఆడపిల్లలపై ఇంకా కొన్ని చోట్ల జరిగే అఘాయిత్యాలు, భ్రూణ హత్యలు, పిండ నిర్ధారణా పరీక్షలు, పూర్తి స్థాయిలో నిర్మూలించుటకు సమాజంలో అవగాహన కార్యక్రమాలు విస్తృతంగా చేపట్టవలసిన అవసరం ఉందన్నారు. జిల్లాలో బాల్య వివాహాలు, బాలల అక్రమ రవాణా, భిక్షాటన, అత్యాచారాలు, భ్రూణ హత్యలు, బాల కార్మిక నిర్మూలన, వేధింపులు, అక్రమ దత్తత నిర్మలించి, బాలికల అభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలన్నారు.విద్యతోపాటు సామాజిక అంశాలు, క్రీడలు, ఆర్థిక అభివృద్ధి, స్వయం రక్షణ పై ప్రభుత్వం అనేక కార్యక్రమాలు పథకాలు నిర్వహిస్తుందని,ఈ కార్యక్రమాల్లో బాలికలు ముందుండాలని సూచించారు,ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిడబ్ల్యుసి చైర్పర్సన్ జి. నాగవాణి, డిఇఓ రవీందర్ రెడ్డి, జిల్లా వైద్య అధికారి డాక్టర్ మురళీధర్, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, సి డబ్ల్యూ సి మెంబర్స్ దేవిడ్, అశోక్ కుమార్, డిడబ్ల్యుఓ ధనమ్మ, తదితరులు జాతీయ బాలిక దినోత్సవం గురించి మాట్లాడారు, అంతకుముందు బాలికలు మహిళా బాలికా సంరక్షణ పై సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు,వివిధ క్రీడా పోటీలలో రాష్ట్రస్థాయికి ఎంపికైన బాలికలను అభినందించారు,ఈ కార్యక్రమంలో సిడిపిఓలు నిలోఫర్, శిరీష, ఎల్లమ్మ, రాజ్యలక్ష్మి, లక్ష్మి, కమల, విజయలక్ష్మి, ఇందిరమ్మ, సఖి సెంటర్ నిర్వాహకులు, తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు "ప్రెస్ క్లబ్"దేవాలయం





–ప్రెస్ క్లబ్ ను పరిశుభ్రంగా ఉంచటం జర్నలిస్టుల బాధ్యత

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 6(తరంగాలు) ఖమ్మం :**
సొంతింటి కంటే కూడా జర్నలిస్టులకు దేవాలయంలాంటి ఖమ్మం ప్రెస్ క్లబ్ ను "తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్" జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్ర రవి, అన్నారు.గుద్దేటి రమేష్ బాబు తాను ప్రెస్ క్లబ్ అధ్యక్షులుగా ఎన్నికైన నాటినుండి తన సొంత ఖర్చులతో... జర్నలిస్టులకు అన్ని సౌకర్యాలతో కూడిన అందమైన ప్రెస్ క్లబ్ గా తీర్చిదిద్దటం తనకు తానే సాటనీ,ఇది అందరూ ఒప్పుకుని తీరాల్సిందేనన్నారు. ఖమ్మం ప్రెస్ క్లబ్ కు వచ్చి పోయే భాదితులు, జర్నలిస్టులతో పాటు ప్రెస్ క్లబ్ కమిటీ సభ్యులందరి తరపున ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు కి ప్రత్యేక అభినందనలు ధన్యవాదాలు తెలియజెస్తూ బుద్దేటి రమేష్ బాబుని దీవించి ఆశీర్వదించారు.

# అధికార పార్టీ ఎమ్మెల్యే ఏ తప్పు చేసినా చర్యలు ఉండవా?

–ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి

**తరంగాలు**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గ తాజామాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి తెలంగాణ భవన్లో పత్రికల వారితో మాట్లాడుతూ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య భూ కబ్జాలు ఎపిసోడ్లుగా బయటకు వస్తున్నాయి.గతంలో కొలనుపాకలో భూ కబ్జా బాగోతం బయట పెట్టాం.తాజాగా ఆలేరు రెవెన్యూ తండాలో బీర్ల ఐలయ్య భూ దందాలకు తెరలేపాడు. 1996 లో 16 ఎకరాలు కొందరు ఎస్టీలకు అసైన్డ్ భూములు కేటాయించారు.అందులో రెండు ఎకరాల భూమిని ఇద్దరు వ్యక్తులకు అమ్మారు.అందులో కొన్ని ఎకరాలు నవంబర్ 2024 లో కుమార స్వామి ,బాలరాజు అనే వ్యక్తులకు జి పి ఏ చేశారు. కుమార స్వామి ఎమ్మెల్యే ఐలయ్య డ్రైవర్ కాగా బాలరాజు అయన పీ ఏ. వారిద్దరి పేరిట జి పి ఏ అయిన కొన్ని రోజులకే ఆ భూములను అమ్మేశారు.అసైన్ మెంట్ భూములు అమ్మడానికి కొనడానికి వీలు లేదు. అలాంటపుడు ఎమ్మెల్యే అసైన్



మెంటు భూములతో వ్యాపారం ఎలా చేస్తారు ? ఆ భూములు కొన్న వారు కూడా ఐలయ్య బంధువులే.ఎమ్మెల్యే ఐలయ్య బంధువులు కొన్న భూములకు డిసెంబర్ లో నాలా కన్వెర్షన్ కూడా జరిగింది.వెంటనే ఈ సేల్ డీడ్స్ రద్దు చేసి అసలైన హక్కుదారులైన గిరిజనులకు భూములు తిరిగి అప్పగించాలి. చదువురాని అమాయక గిరిజనుల భూములపై ఎమ్మెల్యే కన్నేసి భూ దందా చేస్తున్నారు.బీ ఆర్ ఎస్ నేతలపై చిన్న చిన్న అంశాలపై కేసులు పెట్టే ప్రభుత్వం బీర్ల ఐలయ్య విషయంలో చోద్యం చూస్తోంది.అధికార పార్టీ ఎమ్మెల్యే ఏ తప్పు చేసినా చర్యలు ఉండవా ? అసైన్ మెంట్ ,సీలింగ్ భూములను అక్రమంగా కొంటూ భూ దందా చేస్తున్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై చర్యలు తీసుకోవాలి. త్వరలో రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిని కలిసి భూ దందాల ఐలయ్యపై చర్యలు తీసుకోవాలని కోరుతాం.ఐలయ్య పై చర్యలు తీసుకోకపోతే బీ ఆర్ ఎస్ కార్యాచరణ త్వరలోనే ప్రకటిస్తాం.సీఎం రేవంత్ బాటలోనే బీర్ల ఐలయ్య పోకడలు ఉన్నాయి.భూ దందాల్లో సీఎం రేవంత్ రెడ్డిని ఎమ్మెల్యేలు ఫాలో అవుతున్నారు. యధా రాజా తదా ప్రజా అన్నట్టు వ్యవహారాలు నడిపిస్తున్నారు. ఐలయ్య భూ దందాలు మరిన్నిటిని త్వరలోనే బయట పెడతా అంటున్న ఆలేరు తాజామాజీ ఎమ్మెల్యే మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత మహేందర్ రెడ్డి.

## మృతుడు కొంగరి నరసింహ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ నుంచి 5000/- ల ఆర్థిక సహాయం



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం ఖప్రాయపల్లి గ్రామం గురువారం రోజు కొంగరి నరసింహ మృతిచెందారు. వీరి కుటుంబానికి బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి ఆలేరు ముద్దుబిడ్డయిన బీర్ల ఐలయ్య సహకారంతో మృతుడు కొంగరి నరసింహ కుటుంబానికి బీర్ల ఫౌండేషన్ నుండి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఖప్రాయపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు సునీల్ రెడ్డి, ఉపాధ్యక్షుడు యాదగిరి, ప్రధాన కార్యదర్శి పల్లెల కుమార్, యంగ్ డైనమిక్ హీరో యూత్ అధ్యక్షుడు దేవినేని సంతోష్ రావు, మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు యాస నర్సిరెడ్డి, మాజీ వార్డ్ మెంబర్ కొంగర రవి, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొంగరి నరసయ్య, కవిడే చంద్రశేఖర్, భూపతి ఆనందు, కొంగరి చంద్రయ్య, బద్దుల సోమయ్య, అక్కిరెడ్డి ఉప్పలయ్య, ఆక్కిరెడ్డి వెంకన్న, బద్దుల సోమల్లయ్య, కవిడే నరసింహ, కప్పే మచ్చగిరి, ఇతరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరోసారి గెలిపించాలి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలో టిఎస్టీఎఫ్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు ముక్కెర్ల యాదయ్య మాట్లాడుతూ ప్రస్తుత ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం, ప్రభుత్వం విద్యా పరిరక్షణ కోసం కృషిచేయడం జరిగిందని రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల్లో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. విద్యారంగములో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలని,సిపీఎస్ విధానం రద్దు చేయాలని,పెండింగ్ డిఎ లను విడుదల చేయాలని, గురుకుల,మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 010 పద్దు కింద వేతనాలు చెల్లించాలని, ఉచిత ఆరోగ్య కార్డులు ఇవ్వాలని, కెజిబివి ఉపాధ్యాయులకు సమ్మె కాలం వేతనం ఇవ్వాలని,కనీస స్కేల్ ను అమలు చేయాలనీ, వారి సర్వీస్ను రెగ్యులర్ చేయాలనీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. అలాగే శుక్రవారం రోజున (తేదీ:7-2-2025)జరిగే నామినేషన్ కార్యక్రమంలో భారీఎత్తున ఉపాధ్యాయులు పాల్గొని నామినేషన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టాప్రా జిల్లా ఉపధ్యక్షులు డాక్టర్ లింగ అరుణమ్మ , పూర్వ కోశాధికారి ఈటికలా మల్లేశం,కెజిబివి కన్వీనర్ లక్ష్మి ,తదితరులు పాల్గొన్నారు.

## వర్గీకరణ కేటాయింపుల్లో మాదిగలకు అన్యాయం

**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ పత్రికలకు విడుదల చేసిన ప్రకటనలో ఎస్సీ వర్గీకరణ విధానం శాస్త్రీయ బద్దంగా లేదు.జనాభా దామాషా ప్రకారంగా లేదా వెనకబాటు ఆధారంగా ఏ విధంగా చూసినా మాదిగలకు దక్కాల్సిన వాటా దక్కలేదు! మాదిగలకు 11 శాతం రిజర్వేషన్ రావాలి! అభివృద్ధి చెందిన అడ్వాన్స్ కులాలను వెనుకబాటు గ్రూపులో చేర్చారు. ఎస్సీ జనాభాలో నాలుగో స్థానంలో ఉన్న బుడగ జంగాలను బి గ్రూపు నుండి తీసి ఎ గ్రూపులో చేర్చడాన్ని నేను స్వాగతిస్తున్నాను. కానీ జనాభాలో మూడో స్థానం గల నేతకాని కులాన్ని సపరేటు గ్రూపులో లేదా మొదటి ఏ గ్రూపులో చేర్చకుండా సి గ్రూపు లోనే ఉంచడం కుట్రలో భాగమే. మాలలు దోచుకోవడానికె దోహదపడుతుంది నేతకాని కులానికి అన్యాయం జరుగుతుంది.మాదిగల పేరుతో మంత్రిగా కొనసాగుతున్న దామోదర రాజనర్సింహ మాదిగలకు ఇంత అన్యాయం జరుగుతుంటే చేతకాని వాడిలా ఉన్నాడు.కాంగ్రెస్ ప్రభుత్వానికి విజ్ఞప్తి దామోదర రాజనర్సింహను మంత్రివర్గం నుండి తొలగించి మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు మాదిగలకు అవకాశం కల్పించాలి. లక్షల డప్పులు - వేల గొంతుల కార్యక్రమాన్ని తాత్కాలికంగా వాయిదా వేస్తున్నాం. అతి త్వరలో తేదీని ప్రకటిస్తాం.డప్పుల కొనుగోలును ఎట్టి పరిస్థితుల్లో ఆపరాదు. ఏ క్షణమైనా మన కార్యక్రమం జరుగుతుంది సిద్ధంగా ఉండండి.అని మందకృష్ణ మాదిగ తెలిపారు అని పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేసిన ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ.

# రాగిబావి గ్రామంలో రైతు ఆత్మహత్య



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండలం రాగిబావి గ్రామంలో రైతు పెసరు అశోక్ రెడ్డి(52) గడ్డి మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అప్పుల బాధ తాళలేక బుధవారం రాత్రి ఇంట్లో ఉన్న గడ్డి మందు తాగగా గమనించిన కుటుంబ సభ్యులు చికిత్స కోసం భువనగిరి ఏరియా ఆస్పత్రికి తరలించగా అక్కడ చికిత్స పొందుతూ చనిపోయినట్టు గ్రామస్తులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# దేశ జన గణనలో కుల గణన జరపాలి

**తెలంగాణ బిసి హక్కుల సాధన సమితి**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):** దేశ జన గణనలో కుల గణన జరపాలని తెలంగాణ బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర పిలుపు మేరకు యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్ అధికారికి మెమోరడం ఇచ్చిన ఏశాల అశోక్.ఈ కార్యక్రమంలో కళ్లెం కృష్ణ, బండి జంగమ్మ, అన్నేమైన వెంకటేశం, జల్ది రాములు, రాజు బంగారి, తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు భరత్ చందర్ రెడ్డి



**కేసముద్రం,ఫిబ్రవరి 6, (తరంగాలు)** కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలో గల ధన్నసరి గ్రామంలో ఇటీవల మృతి చెందిన గోపాల వెంకటరెడ్డి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు జన్నారెడ్డి భరత్ చంద్రారెడ్డి, జిల్లా నాయకులు దేవరం ప్రకాష్ రెడ్డి, టి పిసిసి సభ్యులు దస్రు నాయక్,కేసముద్రం మార్కెట్ డైరెక్టర్లు అయుబ్ ఖాన్, యాదగిరి ,బాలు నాయక్, విజేందర్ రెడ్డి, ముదిగిరి సాంబయ్య, జూకంటి కుమారస్వామి, గ్రామ పార్టీ అధ్యక్షులు కొండ సురేష్, గోపాల శ్రీనివాసరెడ్డి, గోపాల మల్లారెడ్డి, మన్మధ రెడ్డి, నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

**-ఎస్సై మురళీధర్ రాజ్**



**కేసముద్రం,ఫిబ్రవరి 6, (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం పీయస్ పరిధిలోని కోమటిపల్లి గ్రామంలో ప్రజలకు చట్టాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించిన ఎస్సై మురళీధర్. జిల్లా ఎస్పీ రాం నాథ్ కేకన్ ఆదేశాలతో గ్రామ గ్రామానికి పోలీస్ సేవల పై,ప్రజలకు చట్టాలపై అవగాహన,సైబర్ క్రైమ్స్ పై ప్రజలకు అవగాహన,రోడ్డు భద్రతా ప్రమాణాలు,ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అంశాలు తదితర విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించిన కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు.

# సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు





**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్**
**-రోగులకు స్వస్థత కలిగించేలా వైద్యులు సేవలు అందించాలి**
**-ప్రభుత్వ ఆసుపత్రిలో ఎన్.సి.డి. క్లినిక్ ను ప్రారంభించిన జిల్లా కలెక్టర్**

**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 6(తరంగాలు) ఖమ్మం :** సంపూర్ణ స్వస్థత ఆరోగ్యం ప్రతి ఒక్కరి హక్కు అని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.గురువారం జిల్లా ఖమ్మం జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో ఎన్.సి.డి.విభాగాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ... .ప్రభుత్వ హాస్పిటల్ నందు అన్ని రకాల వైద్య సేవలు అందుబాటులోకి తెస్తున్నామని అన్నారు.అసంక్రమిత వ్యాధుల నివారణ కార్యక్రమం క్రింద జిల్లా ఆసుపత్రిలో ఎన్.సి.డి.క్లినిక్ విభాగం ఏర్పాటు చేసి రక్తపోటు, వృద్ధాప్య సేవలు,మానసిక సమస్యలు,కిడ్నీ, కాలేయ సమస్యలు,నోటి సమస్యలు, క్యాన్సర్, మధుమేహం, గుండె సంబంధిత వ్యాధులు,పక్షవాత నివారణకు పటిష్ట చర్యలు చేపట్టామని తెలిపారు. ఖమ్మం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్.సి.డి.క్లినిక్ ద్వారా గర్భాశయ ముఖ ద్వారం క్యాన్సర్ (సర్వికల్ క్యాన్సర్),రొమ్ము, నోటి క్యాన్సర్,మధుమేహం, పక్షవాతం,గుండెపోటుకు ఎటువంటి చికిత్స తీసుకోవాలి, వ్యాధి గుర్తింపు వంటి అంశాలపై దృష్టి సారించి పని చేస్తుందని అన్నారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఆసుపత్రిలోని డయాగ్నస్టిక్ వార్డు,ఫిజియోథెరపీ, మందులు అందించే గది,క్షయ వ్యాధి నిర్మూలన కేంద్రం,ఇన్ పేషెంట్ వార్డు,గర్భిణీ స్త్రీల వార్డ్, మందులు నిల్వ చేసే స్టోర్ రూమ్ లను పరిశీలించారు.ఇన్ పేషెంట్ లో ఉన్న రోగులతో మాట్లాడి వారికి అందుతున్న వైద్య సేవలు గురించి అడిగి తెలుసుకున్నారు.ఔట్ పేషెంట్ వివరాలు, సిబ్బంది వివరాలు,మందులు,ప్రజలకు అందిస్తున్న సేవల గురించి ఆరా తీశారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటిస్తూ అందుబాటులో ఉంటూ,మెరుగైన వైద్య సేవలు అందించాలని, మందుల నిల్వలు సరిపడ ఉండే విధంగా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని,ఆసుపత్రిలో రోగులకు పోషకాలతో కూడిన ఆహారం ఇవ్వాలన్నారు. ఆసుపత్రిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులతో కలిసి కలెక్టర్ ఆసుపత్రి మొత్తం తిరిగి భవనాలను పరిశీలించారు.కావాలసిన వసతి ఏర్పాట్లపై పార్కింగ్,టాయిలెట్స్ నిర్మాణాల కోసం అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు.హాస్పిటల్ వద్ద ప్రధాన గెట్ ప్రక్కన పార్కింగ్ స్థలం,సఖి కేంద్రం ప్రక్కన విశాలమైన పార్కింగ్ తో ఇన్,అవుట్ గేట్లతో నిర్మాణాలకు అధికారులకు కలెక్టర్ మ్యాపింగ్ చూపెట్టారు.అనంతరం హస్పిటల్ ప్రాగంణంలో సఖి కేంద్రంను కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సందర్శించారు.కోర్టు కేసుల వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య,ఆరోగ్య అధికారిణి డా.బి.కళావతి బాయి,జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్,ఆర్ఎంఓ రాంబాబు,పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచనామా కోసం ఓ పోలీస్ స్టేషన్లో ఎస్ ఐ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్)
# చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోని ఆ అధికారి.

**-చీమ చిటుక్కుమన్న ఉన్నతాధికారులకు తెలిపే నీలి నిఘా నేత్ర నీడ లేం చేస్తున్నాయి.....**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లాలో గత పది రోజుల క్రితం నుండి ఓ కారు యజమాని తను రోడ్డు పై వెళ్తుండగా అటుగా వచ్చిన వాహనం తప్పించబోయి పక్కకు తప్పించడంతో మార్గ మధ్యలో అదుపుతప్పి కారు బోల్తా పడి కొంత డ్యామేజ్ జరిగింది.తాను కారు యజమాని రిపేర్ నిమిత్తం ఇన్సూరెన్స్ క్లైమ్ చేసుకొనుట కొరకు తానే స్వయంగా పోలీస్ స్టేషన్ వచ్చి ఆ కారు పోలీస్ స్టేషన్లో పెట్టి ఎక్కడ ఎప్పుడు ఎలా ప్రమాదం జరిగిందో పూర్తి వివరాలతో అర్జీ సమర్పించి ఆ సంబంధిత పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కి అందించారు.ఆ రోజు నుండి నేటి వరకు పంచనామా కోసం ఆ పోలీస్ స్టేషన్లో ఉదయం నుండి రాత్రి వరకు పడిగాపులు కాస్తున్న కూడా ఎస్ ఐ (సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్) తర్వాత రా నాకు పని ఉంది, చూద్దాం చేద్దాం అంటూ ఇప్పుడు అప్పుడు అంటూ బయటికి పంపించిన సంఘటన.అక్కడ ఉన్న కానిస్టేబుల్ ఆఫీసర్లతో రోజు పోలీస్ స్టేషన్ చుట్టూ కాళ్లు అరిగేలా తిరుగుతున్న ఆ అధికారి పట్టించుకోక పోవడంతో తన సమయం మొత్తం వృధా చేస్తున్నారని ఆరోపించారు.ఈ విషయం తెలిసిన వారందరూ పోలీస్ శాఖలో ఉండి ఉన్నత హోదా కలిసి సామాన్య ప్రజలకు మంచి చేద్దామని ఆలోచనలో ఎంతోమంది అధికారులు ఉంటారు కానీ వీరి వల్ల పోలీస్ శాఖలో మంచి అధికారులకు వీరి తీరు వల్ల పోలీస్ శాఖ కే మచ్చ తేవటం సిగ్గుచేటు అంటున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి వెంటనే ఆ అధికారిపై చర్యలు తీసుకోని ఆ వాహనదారుడు కి న్యాయం చేయాలని ఆశిద్దాం.

# మానవత్వం పరిమళించిన మంచిమనసుకు వందనం

**-పసిబిడ్డకు వచ్చిన ఆపదచూసి చలించిపోయిన... షకీల్.**
**-రూ.50వేలు ఆర్థికసహాయం చేసి తమ గొప్ప హృదయాన్ని చాటిచెప్పిన ముస్లిం కుటుంబం...**



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)** మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి చెందిన విశ్రుతప్రియాన్సిని అనే నాలుగు సంవత్సరాల పసిబిడ్డకు లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తే తప్ప నయంకాని బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ చికిత్స అవసరం పడింది.ఉన్నదంతా ఊడ్చిపెట్టిన తల్లిదండ్రులు బిడ్డను బ్రతికించుకునేందుకు దాతల సహకారాన్ని అర్థించారు. పసిబిడ్డ పరిస్థితి చూసి చలించిన మహబూబాబాద్ లోని మార్వాడీబజారులోని క్లాసిక్ కూలర్స్ అండ్ హోమ్ నీడ్స్ యజమాని మహ్మద్ షకీల్ మానవత్వంతో స్పందించారు.తాను మహ్మదీయుడైనా..., ఆపదలో ఉన్నది హిందుమతస్తుడైన కష్టంలో ఉన్న కుటుంబాన్ని ఆదుకునేందుకు షకీల్ ఓ...భారతీయుడిగా స్పందించాడు.బాధిత... కుటుంబాన్ని తన ఇంటికి పిలిచి ధైర్యం చెప్పి..., అక్షరాల యాభైవేల రూపాయలను అందజేసి తన గొప్ప మనసును చాటిచెప్పాడు. భగవంతుడు ఆ.. పసిబిడ్డను కాపాడాలని ప్రార్ధణ చేసాడు.తమ బిడ్డ కష్టం చూసి చలించిపోయి సహాయానికి, మానవత్వానికి మతం లేదని చాటిచెప్పిన షకీల్ మరెంతో మందికి స్పూర్తి కావాలి... మతసామరస్యానికి ఆయన చిరునామా గా నిలవాలి..షకీల్ భాయ్ మీ...మంచిమనసుకు, మానవత్వానికి వందనం...

# సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం

**-ఎస్సీ వర్గీకరణ తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య**





**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్ర పటానికి కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ మరియు ఎస్సీ వర్గీకరణ తెలంగాణ జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర చైర్మన్ పులిగిల్ల బాలయ్య పాలాభిషేకం చేస్తూ స్వీట్లు పంచుకొని పటాకులు కాల్చారు. ఎస్సీ వర్గీకరణ 30 ఏళ్ల పోరాటం మన రాష్ట్ర ముఖ్యమంత్రి క్యాబినెట్ తీర్మానం చేసి అసెంబ్లీలో బిల్ పెట్టడం దేశంలోనే మొట్టమొదటి చరిత్ర.ఎనుముల రేవంత్ రెడ్డికి ఆ ఘనత దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జాంగిర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు దర్గా ప్రసాద్ మాజీ కౌన్సిలర్ ఇరపాక నరసింహ భువనగిరి మండల మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు నాగారం శంకర్ మాజీ సర్పంచ్ సుక్క స్వామి మరియు దళిత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఎగమతుల ప్రోత్సవ కమిటీ యాక్షన్ ప్లాన్





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జిల్లాస్థాయి ఎగుమతుల ప్రోత్సాహ కమిటీ యాక్షన్ ప్లాన్ సమీక్ష సమావేశం జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ అద్వైత్ కుమార్ సింగ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా నుండి ఎగుమతులను పెంపొందించడానికి ప్రత్యేకమైన కార్యాచరణ, ప్రణాళికను సిద్ధం చేయాలని సూచించారు, ఉత్పత్తి అయ్యే రెడ్ చిల్లి, గ్రైనేట్ , రైస్ తదితర ముడి సరుకుల ఎగుమతులను మరింత పెంచడానికి పరిశ్రమల శాఖ వ్యాపారులు కృషి చేయాలని సూచించారు, అందుకు సంబంధించి పక్క యాక్షన్ ప్లాన్ ప్రకారం, రైస్, రెడ్ చీల్లి, గ్రైనేట్,తదితర వ్యాపారాలకు సంబంధించి విభాగాల వారీగా సబ్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఆ కమిటీల ద్వారా జిల్లాలో ఉత్పత్తి అయ్యే ముడి సరుకులను మరింత వ్యాపార అభివృద్ధి చేయుటకు తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం ఏర్పాటుచేసి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు, వ్యవసాయ అనుబంధ వ్యాపారాలు రైస్, పామ్ ఆయిల్, మిర్చి పంట, ఉత్పత్తులు ఎగుమతి చేయాలని సూచించారు, జిల్లాలో (70) రైస్ మిల్లులు, స్టోన్ క్రషర్స్ (11), చి ల్లి ప్రాసెసింగ్ యూనిట్స్ (3), కాటన్ జిన్నింగ్ ప్రాసెసింగ్ యూనిట్లు (6), కోల్డ్ స్టోరేజీలు (5), గ్రైనేట్ మైనింగ్ (50) ద్వారా వ్యాపార అభివృద్ధి చేయాలని, జిల్లాకు సంబంధించిన ఉత్పత్తులను జాతీయ అంతర్జాతీయ రాష్ట్ర స్థాయిలలో జరిగే ట్రెడ్ ఫెయిర్లలో ప్రదర్శించాలని సంబంధిత శాఖ అధికారులకు, యజమానులకు తెలిపారు,ఈ యాక్షన్ ప్లాన్ సమావేశంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో డిజిఎప్టి కె వి ఎస్ శైలజ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి శీలం శ్రీమన్నారాయణ రెడ్డి, డి ఆర్ డి ఓ మధుసూదన రాజు, డి ఏ ఓ విజయనిర్మల, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, ఎడి మైనింగ్ వెంకటరమణ, డి హెచ్ ఓ మరియాన్న, రైస్ మిల్లర్లు వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి పథకంలో అవినీతికి పాల్పడిన ప్రభుత్వ అధికారులపై కలెక్టర్ వెంటనే చర్యలు తీసుకోవాలి

**మహబూబాబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
2020 సంవత్సరంలో తొర్రూరు మండలం కర్కాల గ్రామానికి చెందిన పసులాది మౌనికకి కళ్యాణ లక్ష్మి పథకం డబ్బుల కొరకు ఫేక్ మ్యారేజ్ సర్టిఫికెట్ జారీ చేసిన కరక్కాల పంచాయతీ కార్యదర్శి ప్రభు మరియు ఆ మ్యారేజ్ సర్టిఫికెట్ తో దరఖాస్తు చేయగా మ్యారేజ్ సర్టిఫికెట్ కి నోటరీ అపిడవిట్ పెళ్లి కార్డులకి మధ్య 26 రోజులు తేడా ఉన్నా కూడా ఆ దరఖాస్తు ని అప్రూవల్ చేసి డబ్బులు మంజూరు చేసిన కర్కాల వీఆర్వో అల్లా బాస్ ఎమ్ఆర్ఐ భాస్కర్ తొర్రూర్ తహసిల్దార్ రాఘవరెడ్డి ఆర్డీవో సహకరించిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు దేవదాస్ ప్రభుత్వ డాక్టర్లపై అవినీతికి పాల్పడి మ్యారేజ్ సర్టిఫికెట్ జారీ చేయడం కళ్యాణ లక్ష్మి దరఖాస్తును అప్రూవల్ చేయడం డబ్బులు మంజూరు చేయడం సహకరించడం వంటి చర్యలకు పాల్పడిన అందరిపై విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేను తేదీ 2- 12- 2024 రోజున మహబూబాబాద్ జిల్లా కలెక్టర్ కి కంప్లైంట్ చేసి రెండు నెలలు దాటిన ఆ కాంప్లాంట్మెంటుపై చర్యలు తీసుకోవడం లేదు ఇప్పటికైనా సంబంధిత ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుచున్నాను లేకుంటే నేను లిఖితపూర్వకంగా కంప్లైంట్ చేసిన చర్యలు తీసుకొని అధికారులపై అతి త్వరలో నేను తెలంగాణ రాష్ట్ర హైకోర్టులో రిట్టు పిటిషన్ దాఖలు చేయబోతున్నాను అని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను

# ఎస్సి వర్గీకరణ చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలాభిషేకం

**-ఎస్సీ,59 ఎస్సీ ఉప కులాలుకు న్యాయం చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాము .ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్.**

**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
మహబూబాబాద్ పట్టణ కేంద్రంలో ఫిబ్రవరి 4 వ తేదీన శాసనసభ సమావేశాలలో ఎస్సి వర్గీకరణ బిల్లు ఆమోదం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తూ అంబేద్కర్ కు పూలమాల వేసి,తెలంగాణ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి పాలాభిషేకం చేసి బాణసంచా కాల్చడం జరిగింది. ఈసందర్భంగా ఎస్సి సెల్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రజినీకాంత్ మాట్లాడుతూ 30 సంవత్సరాల ఆకాంక్ష





నెరవేరిందని,కాంగ్రెస్ పార్టీ స్వతంత్రం తెచ్చిన పార్టీ అని,తెలంగాణ ఇచ్చిన పార్టీ అని,కులగణన చేసిన పార్టీ అని,ఎస్సి వర్గీకరణ చేసిన పార్టీ అని కొనియాడారు. దళితులు అందరూ సమానమని అన్నా తమ్ముళ్ల వాటాలు మాత్రమే పంచుకున్నామని తెలిపారు. ఈవర్గీకరణకు సహకరించిన ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ,ఉప సంఘం చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి , కో చైర్మన్ దామోదర రాజనర్సింహ, సభ్యులు శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ ,సీతక్క ,ఎంపీ మల్లు రవి , ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్రనాయక్ , ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ ధన్యవాదాలు తెలిపారు. ఈకార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సురుగు రంగన్న,సీనియర్ నాయకులు ఏకుల రవీందర్,పడిశాల వెంకన్న,సిరిపురం వీరన్న,మీసాల సురేష్,పుచ్చకాయల మధు,నమిల ప్రసాద్, గుంజ హనుమంతు, రాయల నరేష్,ఇరుగు శ్రీను,దుడ్డేల సుభాష్, దళపతి,అర్వపల్లి అజయ్,కోడూరి అనిల్,కొర్ని అనిల్ కందిపాటి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం రూరల్ మండలంలో బి ఆర్ ఎస్ పార్టీ కి బిగ్ షాక్

**-మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్న బి ఆర్ ఎస్ నాయకులు**





**ఖమ్మం జిల్లా బ్యూరో/ఫిబ్రవరి 6(తరంగాలు) ఖమ్మం :**
పాలేరు నియోజక వర్గంలోని ఖమ్మం రూరల్ మండలం ఆరెంపుల గ్రామానికి చెందిన మండల కో ఆప్షన్ మెంబర్ షేక్.దావూద్, మండల బి.ఆర్.ఎస్ నాయకులు పప్పుల రమణ,పలు బి.ఆర్.ఎస్ కుటుంబాలు,జిల్లా కాంగ్రెస్ నాయకులు బండి జగదీష్ ఆద్వర్యంలో హైదారాబాద్ మంత్రి క్యాంప్ కార్యాలయంలో రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్ష్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెంపుల గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ కార్యకర్తలు షేక్ మాలి, పఠాన్ మాల్సూర్,షేక్ కరీం,షేక్ యాకుబ్ పాషా,హైమత్ షేక్,పప్పుల ఫణి కుమార్,మధు,షేక్ దాదాసాహెబ్, షేక్ అజహర్,షేక్ మౌలాలి,షేక్ సుభాని తదితర కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ లో చేరారు.

# నాటు సారాయి కేంద్రాలపై పోలీస్ మరియు ఎక్సైజ్ ఉమ్మడి దాడులు.

**-600 లీటర్ల బెల్లం పానకం ధ్వంసం,20 లీటర్ల నాటుసారా స్వాదీనం**
**-ముగ్గురిపై కేసు నమోదు**



**కేసముద్రం, ఫిబ్రవరి 6, (తరంగాలు)**
ఎక్సైజ్ డైరెక్టర్ ఆఫ్ ఎన్ఫోర్స్మెంటు వి.బి కమలహాసన్ రెడ్డి ఆదేశాలు,ద మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేకన్,మరియు వరంగల్ డిప్యూటీ కమిషనర్ అంజన్ రావు,గారి ఆదేశాల మేరకు గుడుంబా స్థావరాలపై దాడి చేయడం జరిగిందని గూడూరు ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి, అన్నారు.కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజ్, ఆధ్వర్యంలో ఇనుగుర్తి మండలంలోని లాలు తండాలో మరియు శివరామ్ తండాలో నాటు సారాయి తయారీ కేంద్రాలపై పోలీసులు ఉమ్మడిగా దాడులు చేయడం జరిగింది.ఎక్సైజ్ సీఐ ఎన్ బిక్షపతి తెలిపిన వివరాల ప్రకారం నాటు సారాయి ఇస్తావారాలపై కేసముద్రం సివిల్ ఎస్సై, గూడూర్ ఎక్సైజ్ ఎస్సై ఆధ్వర్యంలో దాడి చేయడం జరిగిందని ఈ దాడులలో 600 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 20 లీటర్ల నాటు సారాయిని, 20 కిలోల బెల్లం, 2 కిలోల పటిక స్వాధీనం చేసుకుని లాలు తండా కు చెందిన ముగ్గురుపై కేసు నమోదు చేయడం జరిగింది.తదనంతరం ఎస్సై లు లాలు తండావాసులకు నాటు సారాయి దుష్ఫలితాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో నాటు సారాయి తయారుచేసిన, రవాణా చేసిన,అమ్మిన అలాగే నాటు సారాయికి నల్ల బెల్లం అమ్మిన,రవాణా చేసిన మారిన చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించబడతారని అలాగే గంజాయి, డ్రగ్స్ లాంటి వాటి వలన యువత చెడిపోవద్దని మంచిగా చదువుకొని సన్మార్గంలో నడవాలని సూచించడం జరిగింది. ఈ దాడులలో గూడూరు ఎక్సైజ్ ఎస్ఐ ఎస్ రాజేశ్వరి మరియు సిబ్బంది అలాగే కేసముద్రం ఎస్ఐ మురళీధర్ రాజ్,మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## శివ మాలధారణ స్వాములకు అన్నదానం

**-సుశృత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు వంగ శ్రీనివాస్ దంపతులు**



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండల కేంద్రంలోని శ్రీరామలింగేశ్వర స్వామి దేవస్థానంలో శివ దీక్ష మాల వేసుకున్న శివ మాలధారణ స్వాములకు సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా నాయకులు వంగ శ్రీనివాస్ దంపతులు అన్నదానం చేశారు . ఈ సందర్భంగా వంగ శ్రీనివాస్ మాట్లాడుతూ శివ మాలధారణ స్వాములకు అన్నదానం చేయడం సాక్షాత్తు పరమేశ్వరునికి ప్రసాదం పెట్టిన అనుభూతి కలిగిందని అన్నారు . నాలుగు రోజుల క్రితం 145 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా కుంభమేళాలో శివయ్యని దర్శనం చేసుకోవడం నా పూర్వ జన్మ సుకృతం అని ఇప్పుడు శివ మాలధారణ స్వాములకు స్వయంగా నా చేతులతో అన్న ప్రసాదం చేయడం నిజంగా శివయ్య మహత్యం అని అన్నారు . పార్వతి పరమేశ్వరుని కటాక్షంతో గ్రామ ప్రజలు , గ్రామీణ వైద్యులు అందరూ బాగుండాలని అన్నారు. అన్నదానం చేసిన వంగ శ్రీనివాస్ దంపతులను శివ మాలధారణ స్వాములు దీవించారు . వంగ శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు లింగ రూపంలో కొలువై ఉన్న శ్రీరామలింగేశ్వరుడు ఎల్లప్పుడూ వారికి తోడుగా ఉండాలని ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో శివ గురు స్వాములు అయోధ్య , నరసింహ , శివ మాలధారణ స్వాములు భరత్ , ఉపేందర్ , శ్యామ్ , విజయ్ కుమార్ , శివ , మధు , భిక్షపతి , శివ , రవి , నరేష్ , వినోద్ , యాదగిరి , నాగరాజు , విప్లవ్ కుమార్ , అన్నదాత కుటుంబ సభ్యులు , భక్తులు తదితరులు పాల్గొన్నారు .

## నట్టల మందుల పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలి

-వైద్యాధికారి సరోజ





**చెన్నారావుపేట ఫిబ్రవరి 6 తరంగాలు**
ఈ నెల 10వ తేదిన సోమవారం మండలంలోని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు మరియు అంగన్వాడి పాఠశాలల్లోని పిల్లలు అందరికి నట్టల నివారణ మాత్రలు తప్పనిసరిగా ఇప్పించాలని వైద్యాధికారి సరోజ అన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో జాతీయ నట్టల నివారణ దినోత్సవం ( ఎన్ డి డి ) సందర్భంగా ఉపాధ్యాయులకు, అంగన్వాడి ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి సరోజ మాట్లాడుతూ 1 నుండి 19 సంవత్సరాల పిల్లలకు నట్టలు ఉండటం వలన ఆకలి మందగించడం, బరువు తగ్గటం, రక్తలేమితో బాధ పడుతారని అన్నారు. దీంతో పిల్లల ఎదుగుదల మిద చాలా ప్రభావం పడుతుందని అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీనట్టలమందుఅల్బెండజోల్-400యం .జి టాబ్లెట్ తినిపించాలని అన్నారు. 2 నుండి 19 సంవత్సరాల పిల్లలకు 400 యం.జి మాత్ర, 1 నుండి 2 సంవత్సరాల పిల్లలకు సగం మాత్ర ఇవ్వాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి సరళ, సిహెచ్ఓ భద్రయ్య, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి సూపర్ వైజర్లు రాధ, పారిజాతం, అంగన్వాడి టీచర్లు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నకు బీసీలు అండగా ఉండాలి



**ఆలేరు ఆర్సీ, ఫిబ్రవరి 06(తరంగాలు):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం పల్లెర్ల గ్రామానికి చెందిన బీసీ నేత లోడి రాజు గౌడ్ మాట్లాడుతూ బీసీ హక్కుల కోసం పోరాడుతున్న తీన్మార్ మల్లన్నకు బీసీలు ఎప్పుడూ అండగానే ఉంటారు. బీసీలని ఉపాధి,ఉద్యోగ ,రాజకీయ రంగాల్లో అనగదొక్కుతూ కేవలం ఓట్ల కోసం బీసీలని వాడుకుంటున్న పార్టీలకి బుద్ధి చేప్పవలిసిన అవసరం ఉంది. రానున్న స్థానిక ఎన్నికల్లో బీసీల సత్తా ఏమిటో చూపిస్తామని అన్నారు. బీసీ నాయకులు కూడా పార్టీలకి అతీతంగా తీన్మార్ మల్లన్నకి అండగా ఉండాలి అని కోరారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి పనులు





**మహబూబాబాద్ జిల్లా బ్యూరో ఫిబ్రవరి 06 (తరంగాలు)**
మహబూబాబాద్ పాత కురవి గేట్ నుండి అనంతరం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయానికి వెళ్లే దారి మధ్యలో ఉన్న రైల్వే అండర్ పాస్ వద్ద మురికి నీరు చేరి నిరుపయోగంగా ఉండడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతుండగా, ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చూడాలని ఇటీవల అధికారులను ఆదేశించిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ ఆదేశానుసారం మహబూబాబాద్ మున్సిపల్ 5వ వార్డు అనంతరం మాజీ వార్డ్ కౌన్సిలర్ కోడి నాగలక్ష్మి శ్రీను దగ్గరుండి అధికారులతో రైల్వే అండర్ పాస్ పనులను ప్రారంభింప చేసి త్వరగా పూర్తిచేసి ప్రజలకు అందుబాటులో ఉండేలాగా చూడాలని రైల్వే అధికారులను కోరారు..

# దశాబ్దాల కలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కింది

-ఎస్సీ,ఎస్టీ,మైనార్టీ,బీసీ వర్గాలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం
-మింగుడు పడని ప్రతిపక్ష పార్టీల మాటలు నమ్మొద్దు
-పదేండ్ల కాలంలో బీఆర్ఎస్ ఎందుకు చేయలే
-వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరదద రాజేశ్వర్ రావు




**వర్ధన్నపేట,06ఫిబ్రవరి,తరంగాలు:**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దమ్మున్న నాయకుడని అందుకోసమే ఎస్సీ,ఎస్టీ,మైనారిటీ,బీసీ బడుగు బలహీన వర్గాలకు కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ఇచ్చిన మాట ప్రకారం ఎస్సీ,ఎస్టీ, బీసీలకు న్యాయం చేశాడని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ వరద రాజేశ్వరరావు స్పష్టం చేశారు. గురువారం వర్ధన్నపేట పట్టణంలో ఓ కార్యక్రమంలో పాల్గొన్న వారు విలేకరులతో మాట్లాడారు.దశాబ్దాల కాలంగా ఎంతో జటిలమైన ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాల డిమాండ్ ను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన సంవత్సరకాలంలోనే నెరవేర్చి దానిని ప్రజల ముందుకు తీసుకువచ్చి పార్టీ విధానాలను తెలిపిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరోసారి దమ్మున్న నాయకుడిగా పేరు తెచ్చుకున్నారని గుర్తు చేశారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర రాజనర్సింహ, ఉత్తంకుమార్ రెడ్డి నేతృత్వంలో వేసిన సబ్ కమిటీల ద్వారా సాధ్యమైనంత త్వరగా నివేదికలను తెప్పించుకొని సమస్య పరిష్కారానికి దారి చూపారని తెలిపారు. ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న ఎస్సీల వర్గీకరణపై ఇచ్చిన మాట ప్రకారం ఎన్నో పార్టీలు ఎస్సీల ఓట్లను దండుకున్నాయి తప్ప న్యాయం చేయలేకపోయారని గుర్తు చేశారు.కానీ సుప్రీంకోర్టు ధర్మాసనం తెలిపిన గంటలోనే అసెంబ్లీ సాక్షిగా ఎస్సీ వర్గీకరణ పట్ల తెలంగాణ ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధితో ఉందని ఆనాడే ప్రకటించారు.దీనిలో భాగంగా సాధ్యాసాధ్యాలను ఆలోచించి కమిషన్ ఆధ్వర్యంలో ఒక రిపోర్టును తయారుచేసి ఇటీవల దానిని అసెంబ్లీలో ప్రవేశపెట్టి వర్గీకరణ పట్ల కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధిని స్పష్టం చేశారని తెలిపారు.ఇక బీసీలకు రిజర్వేషన్ పెంచాలనే ఆలోచనపై బీసీల కుల గణనపై దేశవ్యాప్తంగా ఉన్న డిమాండ్ ను మొట్టమొదటగా తెలంగాణ రాష్ట్రం నుండే ప్రారంభించిన ఏకైక సీఎం రేవంత్ రెడ్డి అని గుర్తు చేశారు.రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కుల గణన పట్ల కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారులతో క్షుణ్ణంగా వివరాలు తెప్పించుకొని సర్వే చేసి పారదర్శకంగా బీసీ కులగణనను చేశారన్నారు.ఈ నేపథ్యంలో వారి వివరాలను సైతం అసెంబ్లీలో ప్రవేశపెట్టి వివిధ పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా బలహీన సామాజిక వర్గాలకు కాంగ్రెస్ పార్టీ ఎలా అండగా ఉంటుందో చూపించారని వివరించారు.కొన్ని పార్టీలు తమ ఉనికి పోతుందనే ఆలోచనతో ఇన్నేళ్ల కాలంలో వారు చేయలేని పనులను కాంగ్రెస్ పార్టీ చేస్తుండడంతో ఓర్వలేక ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.పదేండ్ల కాలంలో మాజీ సీఎం కేసీఆర్ బీసీ కుల గణన పట్ల ఏనాడు మాట్లాడలేదని కానీ సీఎం రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ నేతృత్వంలో వారి కలను సాకారం చేస్తున్నాడని తెలిపారు. ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ ఇప్పటికే నాలుగు గ్యారెంటీలను అమలుపరుస్తుందని, రైతులకు కూడా రైతు భరోసాను జిల్లాల వారీగా ఎకరం వ్యవసాయ భూమి ఉన్న వారందరికీ వేసారని తెలిపారు.ఇలా ఒక్కొక్కటిగా ఇన్నేండ్ల కాలంలో ఏ పార్టీలు చేయని పేద ప్రజల కోసం అండగా నిలిచే పథకాలను తీసుకురావడంతో పాటు ఆ విధంగా అడుగులు ముందుకు పడుతున్నాయని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అందించి ఎన్నికల్లో పోటీ చేయిస్తామని అసెంబ్లీ సాక్షిగా బల్లగుద్ది చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఎదురుగా నిలబడే సత్తా ప్రతిపక్షాలకు లేదని తెలిపారు.పిచ్చికూతలు కూస్తున్న ఇతర పార్టీ నేతలు ఆ పార్టీ అధినేతలు బీసీల పట్ల వారి చిత్తశుద్ధిని నిరూపించుకొని బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చి స్థానిక సంస్థల ఎన్నికల్లో నిలబెట్టి చూపెట్టాలని సవాల్ విసిరారు.ఈ సమావేశంలో మాజీ కౌన్సిలర్లు సమ్మెట సుదీర్ గౌడ్, మంచాల రామకృష్ణ యాదవ్, సీనియర్ నాయకులు మహ్మద్ అఫ్సర్,వడ్లకొండ ఎల్లగౌడ్,చిదురాల ఎల్లగౌడ్, మహ్మద్ అన్వర్,కొండేటి బాలకృష్ణ,మంజూరు, పెద్దూరి ప్రభాకర్,బాబా ఖాదర్ వలి,సోహెల్,ఎర్ర శ్రీకాంత్,తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి









-వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారదా
-నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రి, వైద్య కళాశాలను పరిశీలించిన కలెక్టర్



**నర్సంపేట,06 ఫిబ్రవరి, తరంగాలు:**
అధికారులు విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. నర్సంపేట లోని ప్రభుత్వ ఆసుపత్రి,వైద్య కళాశాలలను గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ డా.సత్య శారద సందర్శించి,ఆసుపత్రి ఆవరణ తో పాటు కళాశాల లెక్చర్ హాల్ హాస్టల్ యందు పర్యటించి వైద్య విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న వసతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శానిటేషన్, సెక్యూరిటీ సిబ్బంది సంబంద అంశాలు తన దృష్టికి రావడం జరిగిందని శానిటేషన్ గురించి నర్సంపేట మున్సిపాలిటీ అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.హాస్పిటల్ యందు ఎన్నికల కోడ్ ముగిసిన అనంతరం ఆపరేషన్ థియేటర్ ఏర్పాటు చేసి పేషెంట్ సేవలు అందించేందుకు చర్యలు చేపడతామని అన్నారు. అంతకు ముందు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గల డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ నిర్వహిస్తున్న రిజిస్టర్ ను పరిశీలించి రోగులకు అందుతున్న వైద్య సదుపాయాల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిని వైద్య కళాశాల నియంత్రణ లోకి తెస్తూ తెలంగాణ వైద్య విధాన పరిషత్ (టి వి వి పి)ఇటీవల ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని ఇందుకు సంబంధించిన విషయాలతో పాటు వైద్య కళాశాలలో పూర్తి స్థాయి లో చేయాల్సిన ఏర్పాట్ల పై త్వరలో సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్ దాస్ ప్రో.రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# మాలలపై కాంగ్రెస్,బీజేపీ కుట్ర

**-ఎస్సీ వర్గీకరణలో మాల,మాల ఉపకులాలకు తీవ్ర అన్యాయం**
**-మాల మహానాడు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ, శ్రీను**



**ఖమ్మం టౌన్, 6 ఫిబ్రవరి,తరంగాలు:** ఎస్సీ వర్గీకరణ విషయంలో మాలలపై కాంగ్రెస్,బీజేపీ ప్రభుత్వాలు కుట్ర చేతున్నాయని మాల మహానాడు ఉమ్మడి జిల్లాల ఇంచార్జ్ దామల్ల సత్యనారాయణ, శ్రీను ఆరోపించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాల మాల ఉపకులాలకు ఐదు పర్సెంట్ కాదు,ఐదు శాతం కాదు ,ఇంకా వారి జనాభాను బట్టి కొత్త సెన్సెస్ లెక్కల ప్రకారం వారికి రావలసిన వాటాను పెంచవలసిన అవసరం ఎంతైనా రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జనాభా లెక్కలు అవి నమ్మశక్యంగా లేవని,రాష్ట్ర అసెంబ్లీలో కూడా వివరాలు ప్రవేశపెట్టలేదు కాబట్టి మాలలకి వాటిపై అపోహ ఉన్నది కావున దాన్ని మాలలు అంగీకరించడం లేదన్నారు. డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాజ్యాంగంలో కల్పించిన రిజర్వేషన్ వాటాలుగా పంచుకోటానికి కాదు కలిసి ఉండి అధికారం వైపు ప్రయాణించడానికి అని అన్నారు.ఎందుకంటే మాల మాదిగ ఉపకులాలు ఏకం చేసి ఈ రాష్ట్రాన్ని ఏలాలి ఆ విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచించారు కానీ మనం ఇచ్చిన రిజర్వేషన్లు ముక్కలు గాచేసి విడిపోవటానికి కాదు అని అన్నారు.మాల,మాల ఉపకులాలకి నాయ్యం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాల మాదిగ ఉపకులాలు ఏకం చేసి ఈ రాష్ట్రాన్ని ఏలాలి ఆ విధంగా బాబాసాహెబ్ అంబేద్కర్ ఆలోచించారు కానీ మనం ఇచ్చిన రిజర్వేషన్లు ముక్కలు చేయటానికి కాదు,ఎదగాలని వివేక్ వెంకట్ స్వామి సూచించారు. కాబట్టి మాలలు అందరు కూడా సమన్వయంతో ఉండి రాజ్యాధికారాన్ని సాధించాలన్నారు.దరానున్న ఎలక్షన్ లో స్థానిక సంస్థలు కావచ్చు జడ్పిటిసి,ఎంపిటిసి అన్ని ఎలక్షన్లో మాలలు పోటీ చేసేదానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.ఎస్సీ వర్గీకరణ విషయంలో కాంగ్రెస్ కాంగ్రెస్ బిజెపి ప్రభుత్వాలు దోబూచులాడుతున్నాయి కాబట్టి రానున్న ఎలక్షన్ లో కాంగ్రెస్,బిజెపి లకు మాలలు తగిన బుద్ధి చెప్పడానికి రెడీగా ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జాతీయ అధికార ప్రతినిధి గొట్టేముక్కల శ్రీనివాస్,దామల్ల సత్యం పాల్గొన్నారు.

# గ్రామాల్లో పడకేసిన పారిశుధ్యం





**నల్లబెల్లి /ఫిబ్రవరి 6, తరంగాలు:** గ్రామాల్లో పారిశుధ్యం పడకేసింది.ప్రస్తుత పరిస్థితుల్లో పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉన్నా పట్టించుకోని పరిస్థితి ఏర్పడింది.గ్రామాల్లో ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోయింది.వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో పారిశుద్ధ్య పనులు పడకేస్తున్నాయి. మండలంలో ని గ్రామాలలో ఎక్కడ చూసినా రోడ్ల పక్కన మురుగునీరు,చెత్త, చెదారం దర్శనమిస్తున్నాయి.దీనివల్ల దోమలు విపరీతంగా పెరిగిపోవడం వల్ల ప్రజలు అనారోగ్య బారిన పడుతున్నారు.ఇంత జరుగుతున్నా పంచాయతీ అధికారులు పట్టించుకోకుండా నిమ్మకు నిరేత్తినట్టు వ్యవహారిస్తున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు. మురుగునీరు చెత్తాచెదారం ఉన్న దగ్గర బ్లీచింగ్ పౌడర్ కూడా చల్లడం లేదు. సంబంధిత అధికారులు ప్రజల ఆరోగ్యాలతో చెలగాటమాడుతూన్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గ్రామాల్లో మల్టీపర్పస్ గ్రామపంచాయతీకి ఐదు నుండి ఆరుగురు ఉన్న అందులో పని చేసేది మాత్రం ముగ్గురు మాత్రమే చేస్తున్నారని,మిగిలిన వారు ఏం చేస్తున్నారో పంచాయతీ కార్యదర్శులకు తప్ప ఎవరికి ఏం తెలియదనే విమర్శలు ఉన్నాయి.ఈ ముగ్గురు కార్మికులు ఒక గ్రామాన్ని పారిశుధ్ధ్య పనులు వెంట వెంటనే చేయడం ఎలా సాధ్యమవుతుందని, మల్టీపర్పస్ వర్కర్స్ అన్నప్పుడు అందరు పనిచేయాల్సి ఉండగా కొందరికి మినహాయింపు ఎందుకు ఉంటుందో పంచాయతీ అధికారులు తేల్చి చెప్పాల్సిన అవసరం ఉందని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఆ మల్టీపర్పస్ వర్కర్స్ సర్పంచ్ కంటే ఎక్కువగా వ్యవహరించడం ఏంటి అని స్థానికులు ఆశ్చర్యానికి గురి అవుతున్నారు.ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి గ్రామాల్లో పారిశుధ్ధ్య పనులు పరిగెత్తించాలని స్థానికులు, మండల ప్రజలు కోరుతున్నారు.

# మహిళా హత్య కేసు నిండుతుడికి జీవిత ఖైదు

**-వెల్లడించిన నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్**

**నల్గొండ ఆర్సి/,06ఫిబ్రవరి,తరంగాలు:** మహిళను హత్య చేసిన కేసులో నిందితునికి జీవిత ఖైదు విధించినట్లు నల్గొండ జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్ తెలిపారు.మహిళను హత్య చేసిన కేసులో నిందితుడు మూజవర్ నూర్ మహమ్మద్ కు 2వ ఏడిజె,యస్.సి,యస్.టి కోర్టు గౌరవ న్యాయమూర్తి రోజా రమణి జీవిత ఖైదు విధించినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.వివరాలలోకి వెళ్తే ఏప్రిల్ 26 2014 రోజున కనగల్ మండల పరిధిలోని పర్వతగిరి గ్రామ శివారులో ఒక కల్లు గుడిసెలో గుర్తు తెలియని మహిళ హత్యకు గురయ్యారని గ్రామ పంచాయతీ విఆర్ఓ ఇచ్చిన పిర్యాదు మేరకు కనగల్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహించగా మృతురాలు చివ్వెంల మండలం వస్రం తండాకు చెందిన భూక్యా విజయ భర్తను వదిలి ఒంటరిగా జీవనం సాగిస్తున్నది. మృతురాలికి ఒక బాబు,కూతురు కలరు. నిందితుడైన కర్నూలు జిల్లాకి చెందిన ముజవార్ నూర్ మహమ్మద్ అనే వ్యక్తి కేబుల్ ఆపరేటర్ గా సూర్యాపేటలో పని చేస్తున్న క్రమంలో మృతురాలితో పరిచయం ఏర్పడి గత కొంత కాలంగా సహజీవనం చేస్తుంది.మృతురాలికి వేరే వాళ్ళతో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి.ఎలాగైనా మృతురాలి చంపాలని నిర్ణయించుకొని పథకం ప్రకారంగా మృతురాలి కూతురైన కల్యాణికి దేవరకొండ నందు యస్.సి యస్.సి గురుకుల పాఠశాలల్లో సీటు మాట్లాడదామని తన బైక్ పైన ఎక్కించుకొని దేవరకొండ తీసుకెళ్లి తిరిగి వచ్చే క్రమంలో కనగల్ మండల పరిదిలోని పర్వతగిరి గ్రామ శివారులో మధ్య రాత్రి 12 గంటల సమయంలో కల్లు గుడిసెలో ఆగి మద్యం తాగించి మతిస్థిమితం కోల్పోయింది చూసి తలపై బండ రాయితో మోది హత్య చేసి ఎవరు గుర్తుపట్టకుండా పెట్రోల్ పోసి తగలపెట్టి పారిపోగా గురువారం యస్.సి యస్.టి కోర్టు గౌరవ న్యాయమూర్తి రోజా రమణి గారు విచారణ జరిపి నిందితుడైన ముజావర్ నూర్ మహమ్మద్ కి జీవిత ఖైది విధించినట్లు జిల్లా ఎస్పి తెలిపారు.ఈ కేసులో సరైన ఆధారాలు కోర్టులో సమర్పించిన అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ డీఎస్పీ రాములు నాయక్, సిఐ సుబ్బ రాంరెడ్డి,పిపి అఖిల,సిఐ వెంకటయ్య, ఎ.ఐ విష్ణు మూర్తి,కోర్టు కానిస్టేబుల్ నగేష్,లైజనింగ్ ఆఫీసర్ నరేందర్,మల్లికార్జున్ లను జిల్లా ఎస్పి అభినందించారు.అలాగే ఇటీవల జంట హత్య కేసులో నిందితులకు సరైన ఆధారాలు కోర్టులో సమర్పించి నిదితునికి జీవిత ఖైది విధించినందుకు అప్పటి ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ సిఐ సుబ్బ రాం రెడ్డిని జిల్లా ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.

# మాజీ ఎమ్మెల్యే అరూరికి బీజేపీ నేతల పరామర్శ




**వర్ధన్నపేట,06ఫిబ్రవరి,తరంగాలు:** వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు,భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు అరూరి రమేష్ ను భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్,జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డిలు పరామర్శించారు.ఇటీవలే అరూరి రమేష్ తల్లి అరూరి వెంకటమ్మ మరణించగా గురువారం జఫర్ ఘడ్ మండలం ఉప్పుగల్లు గ్రామంలోని అరూరి రమేష్ స్వగృహంలో భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా కార్యదర్శి జడ సతీష్,జిల్లా అధికార ప్రతినిధి కుందూరు మహేందర్ రెడ్డిలు వెంకటమ్మ చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించారు.అనంతరం అరూరి రమేష్,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సంతాపం తెలిపారు.

# రుణమాఫీ పొందిన రైతులకు కొత్త పంట రుణాలు మంజూరు చేయాలి





**-టెస్కాబ్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు**



**వరంగల్,06ఫిబ్రవరి,తరంగాలు:** రుణ మాఫీ 2024 కింద లబ్ధి పొందిన రైతులకు త్వరగతిన తిరిగి కొత్త పంట రుణాలు మంజూరు చేయాలని తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అన్నారు.గురువారం వరంగల్ జిల్లా సహకార కేంద్ర బ్యాంక్ ప్రధాన కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర కో ఆపరేటివ్ అపెక్స్ బ్యాంక్ చైర్మన్ మార్నేని రవీందర్ రావు అధ్యక్షతన డిసిసిబి బ్యాంక్ మేనేజర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత గల రైతులకు సంబంధించిన ఇన్వాలీడ్ ఆదార్ లుగా ఉన్న ఎర్రర్ లను ప్రభుత్వ అనుమతితో సరియైన ఆధార్ కాపీలను సమర్పించి రైతులకు లబ్ధి చేకూరేలా చేయాలని సూచించారు. నిర్దేశించిన టార్గెట్స్ అన్నింటిని గడువు లోగా సాధించాలని,ప్రతి నెల వారీగా వ్యక్తిగత పెర్ఫార్మన్స్ ఇంప్రూవ్ అవ్వని యెడల తగిన చర్యలు తీసుకోవాలని సీఈఓను ఆదేశించారు.సంఘాల ద్వారా ఇచ్చి ఉన్న రుణాలను కూడా లీగల్ గా కవర్ చేసి రికవరీ చేసి సంఘాలను పటిష్టం చేయాలని సూచించారు. ఐఆర్ఏసీ నామ్స్ కి లోబడి 31మార్చి 2025 సంవత్సరానికి గాను నిరార్ధక ఋణాలుగా వర్గీకరించబడిన మొండి బకాయిలను 2శాతానికి మించకుండా రికవరీ చేయాలనీ మేనేజర్లను ఆదేశించారు.ఎన్ పీ ఏ 2 శాతం లోబడి టర్నోవర్ 2500 కోట్లకు చేరుకునేలా ప్రయత్నం చేయాలని అన్నారు. తదుపరి జరగబోయే నాబార్డ్ వారి సమీక్ష నందు కూడా మన బ్యాంక్ ఏ ర్యాంకు అవార్డుగా పొందడానికి అందరూ ఆర్బీఐ,నాబార్డ్ వారి ఆదేశాలను పాటిస్తూ బ్యాంక్ అబివృద్ధికి కృషి చేయాలని అన్నారు.ఈ సమావేశంలో సీఈఓ వజీర్ సుల్తాన్,డీజీఎం అశోక్,ఏజిఎంలు మధు,గొట్టం స్రవంతి,బోడ రాజు,గంప స్రవంతి,కృష్ణ మోహన్, డిఆర్ ఓఎస్డీ విజయ కుమారి,వివిధ శాఖల బ్యాంక్ మేనేజర్లు పాల్గొన్నారు.

# వైద్యారోగ్య శాఖ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

**-హెల్త్ ఎడ్యుకేషన్ & మీడియా ఆఫీసర్స్ వ్యాధుల, చికిత్స ల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో కీలక పాత్ర.**
**-హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు ప్రభుత్వం చేపట్టే కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలి .**
**-మీడియా ఆఫీసర్స్ ల క్యాలెండర్ ఆవిష్కరణలో మంత్రి దామోదర్ రాజనర్సింహ**



**తరంగాలు: ఫిబ్రవరి 6** తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర దైనందిని డైరీ క్యాలెండర్ లను రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ హైదరాబాదులోని తన నివాసంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ...రాష్ట్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోవడంలో, వ్యాధుల, చికిత్సల పట్ల ప్రజలకు అవగాహన కల్పించడంలో మీడియా ఆఫీసర్ల పాత్ర ఎంతో ముఖ్యమైనదన్నారు. హెల్త్ ఎడ్యుకేషన్ ద్వారా ప్రజలకు వైద్య ఆరోగ్య శాఖ చేపట్టిన కార్యక్రమాలను బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని మంత్రి పిలుపునిచ్చారు.తెలంగాణ హెల్త్ ఎడ్యుకేషన్ అండ్ మీడియా ఆఫీసర్స్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు కొప్పు ప్రసాద్, కిరణ్ రెడ్డి, కోశాధికారి తిరుపతిరెడ్డి, సహ అధ్యక్షులు జక్కుల రాములు, ఉపాధ్యక్షులు రామాంజనేయులు, కటకం శంకర్, శ్రీనివాస్, రేష్మ, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ లక్ష్మీనరసింహ తాపీ వర్కర్ నూతన కమిటీ ఎన్నిక

**-నూతన అధ్యక్షుడిగా మార్త మధుసూదన్**

**నెక్కొండ,ఫిబ్రవరి 6,( తరంగాలు ) :** నెక్కొండ గ్రామం స్థానిక మార్కెట్ యాడ్ ఆవరణలో శ్రీ లక్ష్మీనరసింహ తాపీ మేస్త్రి నూతన కమిటీ ని ఎన్నుకున్నారు. నూతన కమిటీ అధ్యక్షుడిగా మార్త మధుసూదన్, ఉపాధ్యక్షులుగా సంఘని రాజు,కార్యదర్శిగా రామంచ శ్రీనివాస్,కోశాధికారిగా కందిక వెంకన్న,సహాయ కార్యదర్శిగా ఎండి యాకూబ్ లను నెక్కొండ మండల తాపీ మేస్త్రి సంగం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు మార్త లక్ష్మణ్,బత్తుల గిరిబాబు,మంద సురేష్, వడ్డూరి కుమారస్వామి, అల్వాల ఎల్ల స్వామి,ఎండి షరీఫ్,మార్త రాజు,లక్ష్మణ్, ఎండి జమాయిల్,సింగం ఐలయ్,మంద రవీందర్, వెంకన్న,జయరాం, ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్య పరిష్కారానికి కృషి చేసిన అధికారులను అభినందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**మహేశ్వరం, తరంగాలు:** గత కొన్ని రోజులుగా నేదునూరు గ్రామపంచాయతీ అనుబంధ గ్రామమైన మన్నెగూడలో కరెంటు సమస్య ఉత్పన్నం కావడంతో గ్రామంలో నీటి సమస్య నెలకొన్నది. మాజీ వైస్ ఎంపీపీ గంగుల శమంత ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ కో-ఆర్డినేటర్ ఎండి అబ్జల్ బేగ్, అధ్యక్షులు బొర్ర సురేష్ తదితర నాయకులు విద్యుత్ ఏఈ వేణుగోపాల్ రెడ్డికి సమస్యను తెలియజేయడంతో 24 గంటలలో గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్ గౌడ్, లైన్ మెన్ నరసింహ సహకారంతో విద్యుత్ సమస్యల ను నెరవేర్చినందుకు వారు అధికారులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వరికుప్పల బాబు, నారమోని యాదయ్య, ఎగిరిశెట్టి యాదయ్య, నరసింహ, దశరథ గౌడ్, రాములు, రాజు, అయూబ్ బేగ్, చంద్రమౌళి, బుడ్డయ్య, వాటర్ మెన్ బిక్షపతి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రిలో మల్లన్న టీం ఆకస్మిక సందర్శన



**6ఫిబ్రవరి తరంగాలు: గోదావరిఖని** గోదావరిఖనిలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పలు సమస్యలు నెలకొన్నాయని మల్లన్న టీం దృష్టికి వచ్చాయని అందుకనే ఈరోజు ఖనీ హాస్పిటల్ ఆకస్మిక సందర్శన చేయాల్సిన అవసరం ఉందని వారు చెప్తున్నారు వైద్య సేవ గురించి సమస్యల ఆరా స్వచ్ఛత సదుపాయాలు సిబ్బంది పనితీరు పై పరిశీలన సూపర్డెంట్ ఆర్ ఎమ్ ఓ సీనియర్ స్టాఫ్ తో సమావేశం పాల్గొన్న పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్ టీం సభ్యులు పాల్గొన్నారు

## ఎల్లారెడ్డిపేట మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుని జన్మదిన వేడుకలు



**రాజన్న సిరిసిల్ల జిల్లా,తరంగాలు:** ఎల్లారెడ్డిపేట మండలబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య జన్మదిన వేడుకలు (ఏజిపి) పసుల కృష్ణ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా జరుపుకున్నారుబ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దోమ్మాటి నరసయ్యకు ఏజిపి పసుల కృష్ణ శాలువా కప్పి కేక్ కట్ చేసి హ్యాపీ బర్త్డే చెప్పారు, ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి , ఏఎంసీ వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి, మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏలూరి రాజయ్య, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ గౌస్ భాయి, యూత్ కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు బానోత్ రాజు నాయక్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెన్ని బాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు బండారి బాల్ రెడ్డి, నంది కిషన్, గుర్రపు రాములు, గంట బుచ్చా గౌడ్, ఎడ్ల రాజ్ కుమార్ , గంట కార్తీక్ గౌడ్, పందిళ్ల సుధాకర్ గౌడ్ , మేతే మోహన్ రెడ్డి, సిరిపురం మహేందర్ , ఇమామ్ బాయ్ , మిర్యాల్కర్ చందు, పట్టణ మైనార్టీ సెల్ అధ్యక్షులు నవాబ్ తదితరులు పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు,

## ఓణీ అలంకరణ కార్యక్రమానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు దయానంద్



**కల్లూరు (ఫిబ్రవరి 6), తరంగాలు:** ఖమ్మం జిల్లా, కల్లూరు మండలం, రఘునాథగూడెం గ్రామానికి చెందిన పర్సా వెంకటేశ్వరరావు-రమాదేవి కుమార్తెల ఓణీల అలంకరణ వేడుకలో చి" లక్ష్మీ యశ్విని మరియు చి"డాలు ప్రియ లను ఆశీర్వదించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో కల్లూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాగం నీరజ ప్రభాకర్ చౌదరి, సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనందబాబు, కల్లూరు కెన్ డెవలప్మెంట్ చైర్మన్ కాస్త్రాల నరేంద్ర, మండల కాంగ్రెస్ నాయుకులు, గ్రామ నాయుకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుంది...





**-నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**



**నల్గొండ ఆర్సి/,06ఫిబ్రవరి,తరంగాలు:** క్రీడలతో స్నేహ భావం పెంపొందుతుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ అన్నారు.నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో హలియ మండల కేంద్రంలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన కబడ్డీ పోటీలను జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ప్రారంభించారు.ఈ సందర్బంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా ఏర్పాటు చేసిన క్రీడల వల్ల గ్రామీణ యువతకు పోలీసులకు మధ్య స్నేహ భావం పెరుగుతుందని అన్నారు.ముఖ్యంగా యువత చెడు మార్గంలో పక్కదారి పట్టకుండా సక్రమ మార్గంలో ఉండేందుకు ఎంతో దోహదపడతాయని అన్నారు.క్రీడలు మానసిక ఉల్లాసం, శారీరక దారుధ్యం కలుగుతుందని అన్నారు.ఆటలలో గెలుపోటములు సహజమని ఆటలను స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు.మిషన్ యువ తేజం కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా యువత ఉత్సాహవంతంగా అన్ని మండలాల పరిధిలో కలిపి దాదాపు 370 టీమ్ లు నమోదు చేసుకోవడం జరిగిందని,వీరందరికీ మండల, డివిజన్ పరిధిలో నిర్వహించి గెలుపొందిన జట్లను జిల్లా స్థాయిలో నిర్వహించబడతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, హలియ సిఐ జనార్ధన్ గౌడ్,యస్.ఐలు గోపాల్ రావు,ప్రసాద్, వ్యాయామ ఉపాధ్యాయుల మరియు యువత తదితరులు పాల్గొన్నారు.

# మంద పద్మ అంతిమ యాత్రలో పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు





**రాయపర్తి,6ఫిబ్రవరి, తరంగాలు :** రాయపర్తి మండలం వెంకటేశ్వర పల్లి గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు మంద అశోక్ తల్లి మంద పద్మ అనారోగ్యంతో గురువారం మృతి చెందింది.విషయం తెలుసుకున్న మాజీ మంత్రి,పాలకుర్తి బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఎర్రబెల్లి దయాకర్ రావు ఆదేశాల మేరకు రాయపర్తి మండల బీఆర్ఎస్ నాయకులు పద్మ అంతిమ యాత్రలో పాల్గొని, వారి పార్థివా దేహానికి నివాళులర్పించారు.అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి సంతాపం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయపర్తి బిఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ నాయకులు కార్దురి రత్నాకర్ రెడ్డి,స్థానిక తాజా మాజీ సర్పంచ్ గూబ ఎల్లయ్య, పార్టీ ముఖ్య నాయకులు కార్దురి బాపు రెడ్డి, పొన్నం సతీష్, ఇంతల కుమార్, సామ్రాట్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భాస్కర్ గౌడ్ జన్మదిన వేడుకలు..

**శేరిలింగంపల్లి,తరంగాలు:** మియాపూర్ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు ,యువ వ్యాపార వేత్త రాచమల్ల భాస్కర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలని మియాపూర్ యూత్ సభ్యులు, వివిధ పార్టీ నాయకుల సమక్షంలో మియాపూర్ ఆర్.బి.ఆర్ అపార్ట్ మెంట్స్ లోని రాచమల్ల భాస్కర్ గౌడ్ కార్యలయంలో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసారు. మొదటగా శాలువా తో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి అనంతరం వారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, బండారు మహేందర్ ముధిరాజ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, మన్నె సురేష్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్, మన్నె విజయ్ ముధిరాజ్, దోర్నాల రవికుమార్ గౌడ్, నర్సింహ,చిరంజీవి ముధిరాజ్,సతీష్ లతో పాటు పలు కాలనీల పెద్దలు భాస్కర్ గౌడ్ ను కలిసి ఆశీర్వాదములు అందించారు. యువకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రతినిధి.. మియాపూర్ వాస్తవ్యులు ప్రముఖ సంఘ సేవకులు ,యువ వ్యాపార వేత్త రాచమల్ల భాస్కర్ గౌడ్ పుట్టినరోజు వేడుకలని



మియాపూర్ యూత్ సభ్యులు, వివిధ పార్టీ నాయకుల సమక్షంలో మియాపూర్ ఆర్.బి.ఆర్ అపార్ట్ మెంట్స్ లోని రాచమల్ల భాస్కర్ గౌడ్ కార్యలయంలో గ్రాండ్ గా సెలబ్రేట్ చేసారు. మొదటగా శాలువా తో సత్కరించి ఆయనచే కేక్ కట్ చేయించి అనంతరం వారికి జన్మ దిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ 108 డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు తాండ్ర రాంచందర్ గౌడ్, బండారు మహేందర్ ముధిరాజ్, యెల్లంకి శ్రీనివాస్ గౌడ్, మన్నె సురేష్ ముధిరాజ్, బండారు శ్రీనివాస్ ముధిరాజ్, యలమంచి ఉదయ్ కిరణ్, మన్నె విజయ్ ముధిరాజ్, దోర్నాల రవికుమార్ గౌడ్, నర్సింహ,చిరంజీవి ముధిరాజ్,సతీష్ లతో పాటు పలు కాలనీల పెద్దలు భాస్కర్ గౌడ్ ను కలిసి ఆశీర్వాదములు అందించారు. యువకులు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# బిజినెస్

## పట్టపగ్గాలు లేకుండా పసిడి పరుగులు..

### రూ.8 వేలు పెరిగిన బంగారం.. లక్ష మార్క్ దాటుతుందా?



బంగారం ధర రన్ రాజా రన్ అంటూ పట్టపగ్గాల్లేకుండా పరుగు పెడుతోంది. నెల రోజుల వ్యవధిలో ఏకంగా 8 వేలు పెరిగింది. 24క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర ఇవాళ 86 వేలు దాటింది. ఈ దూకుడు ఇంతటితో ఆగుతుందా? లక్ష మార్క్‌ను టచ్ చేస్తుందా? అసలే మాఘమాసం.. తెలుగురాష్ట్రాల్లో మార్చి 26 వరకు లక్షలాది వివాహాలు జరగనున్నాయి. ఈ క్రమంలో పెరిగిపోతున్న బంగారం ధరలు చూసి ఆడపిల్లల తల్లిదండ్రులు తలలు పట్టుకుంటున్నారు. అమెరికాలో ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టాక యూఎస్ డాలర్ బలపడుతోంది. విదేశీ ఇన్వెస్టర్లు ఇండియాలో పెట్టుబడుల్ని ఉపసంహరించుకుంటున్నారు. దీంతో దేశీయ స్టాక్‌మార్కెట్లు నష్టాల బాటలో పయనిస్తున్నాయి. ఇదే సమయంలో దేశీయ ఇన్వెస్టర్లు బంగారంపై పెట్టుబడులు పెడుతున్నారు. దీంతో గోల్డ్ రేట్లు పెరుగుతున్నాయంటున్నారు ఎక్స్‌పర్ట్స్. ముందు ముందు 10 గ్రాముల బంగారం ధర లక్ష దాటినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదంటున్నారు. వెండి ధర కూడా లక్షకు చేరుకుంటుంది. కొన్ని రాష్ట్రాల్లో అయితే లక్ష 10 వేల రూపాయలకు చేరువలో ఉంది. బడ్జెట్‌కు ముందు నుంచే బంగారం, వెండి ధరలు వేగంగా పెరుగుతున్నాయి. ఇన్వెస్టర్లు, సాధారణ కొనుగోలుదారుల నుంచి డిమాండ్ పెరగడంతో బంగారం ధరలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్‌లో అస్థిరత, అమెరికన్ విధానాల కారణంగా ప్రజలు సురక్షితమైన పెట్టుబడిగా బంగారం కొనుగోలును పెంచుతున్నారు. దీని కారణంగా దాని ధర నిరంతరం పెరుగుతోంది. వడ్డీరేట్లను తగ్గించడంతోపాటు ప్రపంచ మార్కెట్‌లో అనిశ్చితి కొనసాగితే బంగారం, వెండి ధరలు మరింత పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అలాగే, వివాహాలు, పండుగ సీజన్లలో వారి డిమాండ్ ఎక్కువగా ఉండవచ్చు, దీని కారణంగా ధరలు అధిక స్థాయిలో ఉండవచ్చు.

### మార్కెట్‌లో బెస్ట్ ఎలక్ట్రిక్ స్కూటర్లు ఇవే



అథర్ రిజ్టా ఎలక్ట్రిక్ స్కూటర్ 2.9, 3.7 కేడబ్ల్యూహెచ్ అనే రెండు రకాల బ్యాటరీ ఎంపికలతో అందుబాటులోకి వచ్చింది. ఒకే చార్జ్ పై 123, 160 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. దీనిలో 56 లీటర్ల అపారమైన లగేజ్ స్థలం ప్రత్యేకంగా నిలుస్తోంది. ఇందులో 35 లీటర్ల అండర్ సీట్ స్టోరేజ్, 22 లీటర్ల ఫ్రంట్ గ్లోవ్ కంపార్టుమెంట్ ఉన్నాయి. గంటకు 80 కిలోమీటర్ల గరిష్ట వేగంతో ప్రయాణం చేయవచ్చు. ఈ స్కూటర్ రూ.1.10 లక్షల ధరలో అందుబాటులో ఉంది. బజాజ్ కంపెనీ నుంచి 35 సిరీస్ అనే కొత్త తరం చేతక్ స్కూటర్ విడుదలైంది. దీనిలో 3501, 3502 అనే రెండు వేరియంట్లు అందుబాటులో ఉన్నాయి. వీటి ధరలు రూ.1.20 లక్షల నుంచి రూ.1.27 లక్షలు పలుకుతున్నాయి. దీనిలో 3.5 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ ఏర్పాటు చేశారు. ఫుల్ చార్జింగ్ తో 153 కిలోమీటర్లు ప్రయాణం చేయవచ్చు. గరిష్ట వేగం గంటకు 75 కిలోమీటర్లు. హీరో మోటోకార్ప్ నుంచి విడుదలైన హీరో విడా వీ2 స్కూటర్ ఎంతో ఆకట్టుకుంటోంది. దీనిలో లైట్, ప్లస్, ప్రో అనే మూడు రకాల వేరియంట్లు ఉన్నాయి. వీటిలో 2.2, 3.44, 3.94 కేడబ్ల్యూహెచ్ బ్యాటరీ ప్యాక్ లను ఏర్పాటు చేశారు. బ్యాటరీలను ఇంట్లోనే చార్జింగ్ చేసుకోవచ్చు. కేవలం ఆరు గంటల్లోనే దాదాపు 80 శాతం చార్జింగ్ అవుతుంది. ఈ స్కూటర్ ప్రారంభ ధర రూ.96 వేలు. ప్రముఖ కంపెనీ హెూండా నుంచి యాక్టివా ఇ పేరుతో ఎలక్ట్రిక్ స్కూటర్ విడుదలైంది. దీనిలో 1.5 కేడబ్ల్యూహెచ్ సామర్థ్యం కలిగిన రెండు మార్పిడి (స్వాపబుల్) చేయగల బ్యాటరీలను అమర్చారు. ఒక్కసారి చార్జింగ్ చేస్తే సుమారు 102 కిలోమీటర్ల రేంజ్ వస్తుంది. అలాగే హెూండా ఇ.స్వాప్ అనే బ్యాటరీ షేరింగ్ సేవను కూడా ప్రారంభించనుంది. టీవీఎస్ ఐక్యూబ్ ఎస్టీ 5.1 స్కూటర్ లో 5.1 కేడబ్లూహెచ్ బ్యాటరీ ఏర్పాటు చేశారు. సింగిల్ చార్జింగ్ తో సుమారు 150 కిలోమీటర్లు పరుగులు తీస్తుంది. గంటకు గరిష్టంగా 82 కిలోమీటర్ల వేగంగా ప్రయాణం చేయవచ్చు. టీఎఫ్టీ టచ్ స్క్రీన్, 118కి కనెక్ట్ చేయబడిన ఫీచర్లు, అలెక్సా ద్వారా వాయిస్ అసిస్ట్, డిజిటల్ డాక్యుమెంట్ స్టోరేజ్, టైర్ ప్రెజర్ మానిటరింగ్ సిస్టమ్ తదితర ప్రత్యేకతలు ఉన్నాయి. ఈ ఎలక్ట్రిక్ స్కూటర్ రూ.1.85 లక్షల (ఎక్స్ షోరూమ్)కు అందుబాటులో ఉంది.

## 3 లక్షల హెూండా కార్లు రీకాల్. కారణం ఏమిటో తెలుసా?




హెూండా తన దాదాపు 3 లక్షల వాహనాలను రీకాల్ చేస్తున్నట్లు ప్రకటించింది. దీనికి సంబంధించి కంపెనీ జనవరి 29, 2025న ఒక పత్రికా ప్రకటన విడుదల చేసింది. కారు ఇంజిన్‌లో సమస్యల ఫిర్యాదుల నేపథ్యంలో అమెరికాలో దాదాపు 2.95 లక్షల కార్లను రీకాల్ చేసినట్లు కంపెనీ ప్రకటించింది. మరి కారులో ఎలాంటి సాంకేతిక సమస్యలు ఉన్నాయో తెలుసుకుందాం. ఇంధన ఇంజెక్షన్ ఎలక్ట్రానిక్ కంట్రోల్ యూనిట్ లోపభూయిష్ట ప్రోగ్రామింగ్ ఉన్నట్లు గుర్తించారు. నేషనల్ హైవే ట్రాఫిక్ సేఫ్టీ అడ్మినిస్ట్రేషన్ ప్రకారం, కారు ఇంజిన్‌లో లోపం వల్ల థ్రోటిల్‌లో ఆకస్మిక మార్పులు సంభవించవచ్చని, దీని వలన ఇంజిన్ డ్రైవ్ పవర్ తగ్గవచ్చని, ఇంజిన్ అడపాదడపా నిలిచిపోవచ్చని లేదా అకస్మాత్తుగా ఆగిపోతుందని హెూండా తెలిపింది. కారు నడుపుతున్నప్పుడు అకస్మాత్తుగా ఇంజిన్ పనిచేయకపోవడం వల్ల ఏదైనా పెద్ద ప్రమాదం సంభవించే అవకాశం ఉందని కంపెనీ తెలిపింది.

## తొలి వన్డేలో భారత్ ఘన విజయం



ఇంగ్లాండ్‌తో టీ20 సిరీస్‌ను కైవసం చేసుకున్న టీమ్ ఇండియా వన్డే సిరీస్‌లోనూ బోణీ కొట్టింది. ఇంగ్లిష్ జట్టుతో మూడు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నాగ్‌పూర్ వేదికగా జరిగిన తొలి మ్యాచ్‌లో ఘన విజయం సాధించింది. 4 వికెట్ల తేడాతో ప్రత్యర్థిని చిత్తు చిత్తుగా ఓడించింది. కేవలం 38.4 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించి.. తొలి విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది. వైస్ కెప్టెన్ శుభ్‌మన్ గిల్ (87బీ 96 బంతుల్లో 14ఐ4) చెలరేగి ఆడాడు. ఓ వైపు కండరాల నొప్పి వెంటాడుతున్నా.. అద్భుత పోరాటం చేశాడు. అక్షర్ పటేల్ (52బీ 47 బంతుల్లో 6ఐ4, 1ఐ6), శ్రేయస్ అయ్యర్ (59బీ 36 బంతుల్లో 9ఐ4, 2ఐ6) అర్ధశతకాలు సాధించారు. ఓపెనర్లు జైస్వాల్ (15), రోహిత్ శర్మ (2) నిరాశ పరిచారు. ఇంగ్లండ్ బౌలర్లలో ఆర్చర్, మహమూద్, బెతెల్, రషీద్ తలో వికెట్ తీశారు.

## ఆర్‌సీబీ జట్టుకు భారీ ఎదురుదెబ్బ

ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ దూరం?

ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమణ



రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుకు భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఐపీఎల్ 2025కి ముందు ఆ జట్టుకు ఊహించని షాక్ తగిలింది. ఐపీఎల్ వేలంలో ఆస్ట్రేలియన్ ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్‌ను ఆర్‌సీబీ జట్టు అత్యంత ఖరీదైన బౌలర్‌గా చేసి రూ.12.50 కోట్లకు కొనుగోలు చేసింది. కానీ, ఐపీఎల్ 2025కి ముందు, అతను గాయం కారణంగా శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి నిష్క్రమించాడు. కానీ ఇప్పుడు ఈ బౌలర్ ఐపీఎల్ 2025 నుంచి కూడా తప్పుకోవచ్చని చెబుతున్నారు. ఈ ఆటగాడిని పొందడానికి జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్, లక్నో సూపర్ జెయింట్స్, ముంబై ఇండియన్స్‌తో పోరాడింది. కానీ ఇప్పుడు గాయం, ఆ తర్వాత శస్త్రచికిత్స తర్వాత, ఈ ఆటగాడు 2025 సీజన్‌లో ఆడటం కష్టమని చెబుతున్నారు. సన్‌రైజర్స్ హైదరాబాద్‌కు నాయకత్వం వహించనున్న ఆస్ట్రేలియా కెప్టెన్ పాట్ కమ్మిన్స్ కూడా ఐపీఎల్ 2025లో ఆడే అవకాశం లేదని తెలుస్తోంది. పాట్ కమ్మిన్స్ చీలమండ గాయంతో బాధపడుతున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడటం అతనికి కష్టంగా అనిపిస్తుంది. ఇటువంటి పరిస్థితిలో, అతను ఛాంపియన్స్ ట్రోఫీకి దూరంగా ఉంటే, ఈ బౌలర్ కూడా ఐపీఎల్‌కు దూరంగా ఉండవచ్చు. అయితే, ఇప్పటివరకు ఏదీ స్పష్టంగా తెలియలేదు. క్రికెట్. కామ్ ఆస్ట్రేలియా నివేదిక ప్రకారం, పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ కోలుకోవడానికి చాలా సమయం పట్టవచ్చు. వారిద్దరూ పూర్తిగా ఫిట్ అయ్యే వరకు ఆడటం కష్టం. ఇటువంటి పరిస్థితిలో, వారిద్దరూ ఐపీఎల్‌లో కూడా పాల్గొనడం కష్టంగా అనిపిస్తుంది. కాలి గాయం కారణంగా హాజిల్‌వుడ్ బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ రెండవ అర్ధభాగానికి దూరమయ్యాడు. గాయం కారణంగా శ్రీలంకతో జరిగిన రెండు మ్యాచ్‌ల టెస్ట్ సిరీస్‌కు కూడా అతను దూరంగా ఉన్నాడు. కానీ, ఇప్పుడు మరో గాయం అతన్ని బాధపెడుతోంది. ఇంతలో, కామెరాన్ గ్రీన్ ఇప్పటికే 2025 ను కోల్పోతున్నానని ధృవీకరించాడు. మిచెల్ మార్ష్ కూడా గాయపడి ఛాంపియన్స్ ట్రోఫీకి దూరమయ్యాడు. ఇటువంటి పరిస్థితిలో, అతను ఆడటం కష్టంగా అనిపిస్తుంది.

# స్పోర్ట్స్

## రిటైర్మెంట్ ప్రకటించిన మార్కస్ స్టోయినిస్

### సోషల్ మీడియా వేదికగా వెల్లడి




ఆస్ట్రేలియా టీ20 కెప్టెన్ మిచెల్ మార్ష్ గాయం కారణంగా ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ నుంచి తప్పుకున్నాడు. అలాగే వన్డే కెప్టెన్ పాట్ కమ్మిన్స్, జోష్ హాజిల్‌వుడ్ ఇద్దరు కూడా టోర్నమెంట్‌కు దూరంగా ఉంటారని తెలుస్తోంది. ఈ నేపథ్యంలో ఆస్ట్రేలియాకు మరో భారీ షాక్ తగిలింది. ఆ జట్టు స్టార్ ఆల్ రౌండర్ మార్కస్ స్టోయినిస్ వన్డే క్రికెట్ నుంచి అనూహ్యంగా తప్పుకున్నాడు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా తన రిటైర్మెంట్ నిర్ణయాన్ని ప్రకటించాడు. 'నా ఈ నిర్ణయం అంత సులభం కాదు. కానీ వన్డే క్రికెట్ నుంచి వైదొలిగి నా కెరీర్‌లోని తదుపరి అధ్యాయంపై పూర్తిగా దృష్టి పెట్టడానికి ఇదే సరైన సమయం అని నేను నమ్ముతున్నాను' అని మార్కస్ స్టోయినిస్ పేర్కొన్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ ప్రారంభానికి ఇంకా కొన్ని రోజులు మాత్రమే మిగిలి ఉండగానే స్టోయినిస్ ఆశ్చర్యకరమైన నిర్ణయం తీసుకున్నాడు. అందువల్ల, ఆస్ట్రేలియన్ క్రికెట్ బోర్డు రాబోయే టోర్నమెంట్ కోసం ప్రత్యామ్నాయ ఆల్ రౌండర్‌ను ఎంచుకోవలసి ఉంటుంది. అంతకుముందు, ఛాంపియన్స్ ట్రోఫీకి ఎంపికైన 15 మంది సభ్యుల ఆస్ట్రేలియా జట్టులో మార్కస్ స్టోయినిస్‌కు చోటు లభించింది. అయితే, స్టోయినిస్ ఇప్పుడు తన వన్డే అంతర్జాతీయ క్రికెట్ కెరీర్‌ను ముగించనున్నట్లు ప్రకటించాడు. 35 ఏళ్ల మార్కస్ స్టోయినిస్ వన్డే క్రికెట్ కు వీడ్కోలు పలికినప్పటికీ, తాను టీ20 అంతర్జాతీయ క్రికెట్ ఆడటం కొనసాగిస్తానని చెప్పాడు. రాబోయే రోజుల్లో ఫ్రాంచైజ్ లీగ్‌పై మరింత దృష్టి పెట్టాలని కూడా అతను నిర్ణయించుకున్నాడు. మార్కస్ స్టోయినిస్ ఆస్ట్రేలియా తరఫున 71 వన్డేలు ఆడాడు. మొత్తం 64 ఇన్నింగ్స్‌లలో బ్యాటింగ్ చేసి, 1 సెంచరీ, 6 అర్ధ సెంచరీలతో సహాయంతో 1495 పరుగులు సాధించాడు. అలాగే 48 వికెట్లు కూడా పడగొట్టాడు.

....





# ప్రభాస్‌కు జోడీగా సాయి పల్లవి..

## ఏ సినిమాలోనంటే

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ ప్రస్తుతం వరుస సినిమాలతో ఫుల్ బిజీగా గడుపుతున్నాడు. రీసెంట్ గా రెండు బ్లాక్ బస్టర్స్ తో ఫుల్ జోష్ లో ఉన్నాడు రెబల్ స్టార్. ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన సలార్ సినిమా సంచలన విజయం సాధించింది. యాక్షన్ ఎంటర్టైనర్ గా తెరకెక్కిన ఈ సినిమా భారీ విజయాన్ని అందుకుంది. మరోసారి ప్రభాస్ సత్తా ఎంతో బాక్సాఫీస్ కు రుచి చూపింది సలార్ ఈ సినిమా దాదాపు రూ. 700కోట్లకు పైగా వసూల్ చేసింది. ఇప్పుడు ఈ సినిమాకు సెకండ్ పార్ట్ ను తెరకెక్కించనున్నారు. అలాగే నాగ్ అశ్విన్ దర్శకత్వంలో కల్కి సినిమా చేశాడు ప్రభాస్. ఇక ఈ సినిమా గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు.. బాక్సాఫీస్ ను షేక్ చేసింది కల్కి.. ఏకంగా రూ. 1000కోట్లకు పైగా వసూల్ చేసి ఇండస్ట్రీ హిట్ గా నిలిచింది.ఇక ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ సినిమాల షూటింగ్స్ తో బిజీ బిజీగా గడుపుతున్నాడు ప్రభాస్. త్వరలోనే రాజా సాబ్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రానున్నాడు. ఈ సినిమాకు మారుతి దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమాలతో పాటు సందీప్ రెడ్డి వంగతో స్పిరిట్, ప్రశాంత్ సలార్ 2, కల్కి 2 సినిమాలు చేస్తున్నాడు. వీటితో పాటు హనురాఘవపుడి దర్శకత్వంలో ఓ సినిమా చేస్తున్నాడు. హను తెరకెక్కిస్తున్న సినిమాకు ఫౌజీ అనే ఆసక్తికర టైటిల్ పరిశీలిస్తున్నారు. ఈ సినిమా యుద్ధనేపథ్యంలో ఉంటదని టాక్.కాగా ఈ సినిమా పూజాకార్యక్రమం ఆ మధ్య మొదలైంది. త్వరలోనే రెగ్యులర్ షూటింగ్ ను కూడా ప్లాన్ చేస్తున్నారు. అలాగే ఈ సినిమాలో హీరోయిన్ గా ఇమాన్వీ నటిస్తుందని కన్ఫార్మ్ చేశారు. అయితే ఇప్పుడు ఈ సినిమాలో మరో హీరోయిన్ కూడా నటిస్తుందని టాక్ వినిపిస్తుంది. ఫౌజీ సినిమాలో సాయి పల్లవి హీరోయిన్ గా నటిస్తుందని తెలుస్తుంది. పీరియాడిక్ కాన్సెప్ట్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ఫ్లాష్ బ్యాక్ స్టోరీలో హీరోయిన్ గా సాయి పల్లవి అయితే బాగుంటుందని భావించిన దర్శకుడు ఆమెను సంప్రదించినట్టు తెలుస్తుంది. మరి ఈ వార్తల్లో వాస్తవం ఎంత అన్నది తెలియాల్సి ఉంది. గతంలో హనురాఘవపూడి దర్శకత్వంలో సాయి పల్లవి పడిపడి లేచే మనసు సినిమా చేసిన విషయం తెలిసిందే..

# ఫ్లాప్ సినిమా పుణ్యమా అని స్టార్ హీరో మూవీలో ఛాన్స్



ఇండస్ట్రీలో కొత్త ముద్దుగుమ్మల సందడి కనిపిస్తుంది. రీసెంట్‌గా వచ్చిన అందాల భామలు వరుస అవకాశాలతో దూసుకుపోతున్నారు. బ్యాక్ టు బ్యాక్ ఛాన్స్ లు అందుకుంటూ పాన్ ఇండియా హీరోయిన్స్ గా గుర్తింపు తెచ్చుకుంటున్నారు. మరికొంతమంది భామలు ఇప్పటికీ అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారు. అలాగే చేసిన సినిమాలు కూడా ఫ్లాప్ అవుతున్నాయి. ఈ హీరోయిన్ పరిస్థితి కూడా అంతే.. చేసిన సినిమాలన్నీ ఫ్లాప్ అవుతూ వచ్చాయి .. దాంతో ఛాన్స్ లు అందుకోవడంలోనూ వెనకబడింది ఈ అమ్మడు మొత్తానికి ఇప్పుడు బ్యాక్ టు బ్యాక్ ఛాన్స్ లు అందుకుంటుంది. అంతే కాదు ఓ ఫ్లాప్ సినిమాతో ఓ స్టార్ హీరోతో సినిమా చేసే ఛాన్స్ అందుకుంది. ఓ సూపర్ హిట్ సినిమా వస్తే.. హీరో, హీరోయిన్స్ కు ఆఫర్స్ క్యూ కట్టడం మనం చూస్తూనే ఉంటాం. ఒక్క సినిమాతో హిట్ అందుకొని నాలుగు ఐదు సినిమాలను లైనప్ చేస్తున్నారు. కాగా ఇప్పుడు ఈ హీరోయిన్ డిజాస్టర్ సినిమాతో స్టార్ హీరోలో ఛాన్స్ అందుకుంది. ఈ విషయాన్నీ ఆమె స్వయంగా చెప్పింది పూజా హెగ్డే. ఒకప్పుడు టాలీవుడ్ ను ఏలింది పూజాహెగ్డే. ప్రస్తుతం వరుస ఆఫర్స్ అందుకుంటుంది పూజా హెగ్డే నటించిన సినిమాలు వరుసగా ఫ్లాప్ అయ్యాయి. తెలుగు, తమిళ్, హిందీ సినిమాలతో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. రీసెంట్ గా బాలీవుడ్ లో దేవా అనే సినిమా చేసింది. ఈ సినిమా కూడా ప్రేక్షకులను నిరాశపరిచింది. ఈ సినిమా తర్వాత ఇప్పుడు సూర్య సినిమాలో ఛాన్స్ అందుకున్నది. కార్తీక్ సుబ్బరాజ్ దర్శకత్వంలో సూర్య నటిస్తున్న సినిమా రెట్రో.. ఈ సినిమాలో పూజకు ఛాన్స్ ఎలా వచ్చిందో తెలిపింది. ప్రభాస్ హీరోగా నటించిన రాధేశ్యామ్ సినిమా చూసి తనను సూర్య సినిమాలో సెలక్ట్ చేశారని తెలిపింది పూజా. రాధేశ్యామ్ సినిమాలో ఎమోషనల్ సీన్స్ లో నా నటన చూసి దర్శకుడు కార్తీక్ సుబ్బరాజ్ ఈ సినిమాకు సెలక్ట్ చేశారు. సూర్య రెట్రో సినిమాలోనూ ఎమోషనల్ సీన్స్ ఎక్కువగా ఉంటాయి అని తెలిపింది పూజా. ఇలా ఓ ఫ్లాప్ సినిమా పుణ్యమా అని సూర్య సినిమాలో ఛాన్స్ అందుకుంది పూజా హెగ్డే.

# నన్ను మరోస్థాయికి తీసుకెళ్లే చిత్రం



అక్కినేని నాగచైతన్య కథానాయకుడిగా నటించిన చిత్రం 'తండేల్'. సాయిపల్లవి కథానాయిక. చందు మొండేటి దర్శకత్వం వహించారు. గీతా ఆర్ట్స్ సమర్పణలో బన్నీవాసు నిర్మించారు. ఈ శుక్రవారం విడుదలవుతోంది. ఈ సందర్భంగా చిత్ర విశేషాలను మీడియాతో ముచ్చటించారు నాగచైతన్య. "తండేల్' సినిమా నా కెరీర్‌లో బిగ్గెస్ట్ చిత్రం. దర్శకుడు చందుతో నాకిది మూడో సినిమా. నన్ను కొత్తగా చూపించడానికి ప్రయత్నిస్తుంటాడు. ఈ సినిమా కథను మొదట చందు చెప్పినప్పుడు అది డాక్యుమెంటరీలాగా అనిపించింది. సినిమాటిక్‌గా తయారు చేయమని చెప్పా. కొన్ని మార్పులు చేసి అద్భుతంగా మార్చారు. ఈ కథ వినే సమయంలో ఎంతో స్ఫూర్తినిచ్చింది. వెంటనే ఓకే చేశాను. ఇందులో నా పాత్ర తండేల్ రాజు కోసం చాలా శ్రమపడ్డాను. శ్రీకాకుళం వెళ్లి అక్కడ ఉండే మత్స్యకారుల జీవితాలను, వారి వేషభాషలను గమనించాను. ఒక నటుడిగా ఈ సినిమాతో నేనో కొత్త ప్రయాణాన్ని ప్రారంభించాను.ఈ సినిమా నేపథ్యం కొత్తగా ఉండడం వల్ల చాలా ఆసక్తికరంగా ఉంటుంది. సినిమా అంతా ఒక లెవెల్‌లో ఉంటే.. సెకండ్ ఆఫ్ మరో వీర లెవెల్‌లో ఉంటుంది. ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని ఇస్తుంది. కథే ఈ సినిమాకు హీరో. వాస్తవిక సంఘటనల ఆధారంగా తెరకెక్కిన ఈ చిత్రాన్ని చూసి ప్రేక్షకులు భావోద్వేగానికి లోనవుతారు. ఈ సినిమా చివరి 30 నిమిషాలు చాలా బాగా నచ్చేసింది. క్లైమాక్స్ చాలా సంతృప్తిని ఇచ్చింది. ఈ చిత్రం ఓ నటుడిగా నన్ను మరోస్థాయికి తీసుకెళ్తుందనే నమ్మకం ఉంది. పాటలు అద్భుతంగా వచ్చాయి. తండేల్‌రాజు-సత్య ప్రేమ కథ తప్పకుండా అందరి హృదయాలను గెలుచుకుంటుంది" అని చెప్పారు.

# నాకేం అసూయ లేదు



తన జీవితంలో అసూయకు స్థానం లేద న్నారు కథానాయిక సమంత. తన మాజీ భర్త నాగచైతన్య రెండో వివాహంపై సమంత తొలిసారి స్పందించారు. ఆమె ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 'జీవితంలో అన్ని అనర్థాలకు మూలం అసూయే. దానికి నా జీవితంలో స్థానం లేదు. గతంలో నాతో రిలేషన్‌షిపలో ఉన్నవారిపైన నాకేం కోపం, అసూయ లేవు. అలాంటి వాటి గురించి ఎక్కువ ఆలోచించను' అని పరోక్షంగా నాగచైతన్య గురించి స్పందించారు. ఒకరిపైన అసూయను పెంచుకోవడం వల్ల బాధపడడం తప్ప ఒరిగేదేముంది అన్నారు. రిలేషన్‌షిప వల్ల గతంలో చాలా కష్టాలు పడ్డానని చెప్పారు. వాటి నుంచి బయటపడడానికి చాలా శ్రమించాల్సి వచ్చిందనీ, ఆ అనుభవాల దృష్ట్యా ప్రస్తుతం రిలేషన్‌షిప గురించి ఆలోచించడం లేదని తెలిపారు. సమంతతో విడాకుల అనంతరం నాగచైతన్య హీరోయిన్ శోభితా ధూళిపాళ్లను పెళ్లాడిన విషయం తెలిసిందే.

# బలగం వేణు..ఎల్లమ్మకు సర్వం సిద్ధం



బలగం సినిమాతో దర్శకుడిగా మారి తోలి ప్రయత్నంలోనే సూపర్ హిట్ కొట్టి బలగం వేణుగా గుర్తింపు తెచ్చుకున్నాడు. 2023 లో విడుదలైన ఈ సినిమా ప్రశంసలతో పాటు కాసుల వర్షం కురిపించింది . వేణు ఈ చిత్రానికి గాను జాతీయ అవార్డు సైతం అందుకున్నాడు. ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ అయి చాలా కాలం అవుతున్నా కూడా మరో సినిమాను పట్టాలెక్కించలేదు ఈ దర్శకుడు. బలగం సినిమాను నిర్మించిన దిల్ రాజు బ్యానర్ లోనే తన రెండవ సినిమా చేయాల్సి ఉంది.అయితే ఈ కథ అందరి చుట్టూ తిరిగ్గ ÷నైల్ గా యంగ్ హీరో నితిన్ దగ్గరకు వచ్చి చేరింది. పలు మార్పులతో మొత్తానికి ఈ సినిమా అక్కడ ఓకే అయింది. ఈ కథకు నిర్మాత దిల్ రాజు ఇప్పటికే యల్లమ్మ అనే టైటిల్ ను రిజిస్టర్ చేసి ఉంచారు. ప్రస్తుతం నితిన్ చేస్తున్నరాబిన్ హుడ్, తమ్ముడు సినిమాలు చివరి దశ షూట్ లో ఉన్నాయి. ఇక ఇప్పుడు వేణు దర్శకత్వంలో ఎల్లమ్మ సినిమాను సెట్స్ పైకి తీసుకెళ్లేందుకు రెడీ అవుతున్నాడు నితిన్. కాగా ఈ సినిమాను ఫిబ్రవరి ఎండింగ్ లేదా మార్చ్ లో ముహూర్తం పూజ ఉండనుందట. ఏప్రిల్ లేదా మే నుండి షూటింగ్ మొదలు కానుంది. నితిన్ ను సరికొత్తగా చూపించేందుకు కొత్త మెకోవర్ ట్రై చేస్తున్నాడు దర్శకుడు వేణు యెల్దండి. దాదాపు రెండేళ్లుగా ఈ కథ మీద కసరత్తులు చేస్తున్న వేణు ఈ సినిమాతో నితిన్ కు ఎంత పెద్ద హిట్ ఇస్తాడో చూడాలి.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**